మనం
ఖమ్మం-కొత్తగూడెం
గురువారం | 4 | జనవరి | 2018 | పేజీలు : 16



పురపాలక సంఘంలో
అవినీతి జలగలు

మణుగూరు పురపాలక సంఘంలో అవినీతి జలగలు రాజ్యమేలుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ లక్షలు అర్జిస్తున్నారనే ఆరోపణలు వెల్లడౌతున్నాయి. సామాన్యులు గృహనిర్మాణాలు చేసుకోవాలంటే ముడుపులు ఇవ్వడం పరిపాటిగా మారింది. 6 నెలలుగా మున్సిపాలిటీలో ఇద్దరు అధికారులదే పై చేయి అవుతూ వస్తోంది. స్థానిక మున్సిపాలిటి కమిషనర్ అనారోగ్యం కారణంగా సెలవులో ఉండడంతో వీరి వ్యవహారాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని, మున్సిపాలిటి సిబ్బందే చెవులు కొరుక్కుంటున్నారు.

- ఆస్తి మార్పిడి దరఖాస్తులో భారీ ముడుపులు
- ఇంటి పన్నులు విధించడంలో తేడాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న వైనం
- ఉన్నతాధికారులు దృష్టి సారించాలి

మణుగూరు, జనవరి 03, మనం న్యూస్ :

- వివరాలు 2లో..



సరైన పత్రాలు చూపని ట్రాక్టర్ డ్రైవర్

ఎన్ని విధాలుగా ఎన్ని కథనాలు రాసినా ఎంత మందిని ఇసుకాసురులను పట్టుకున్నా ఇసుక అక్రమదారులు సరికొత్త విధానాలు అవలంభిస్తూ వారి పనులు వారు చేసుకుంటున్నారు. అధికారులకు ఇదంతా తెలిసే జరుగుతున్నా వారు వారికి కావల్సింది ఇస్తే అటు వైపు కూడా చూడరు!

తోడుకున్నోడికి
తోడుకున్నంత
హద్దు దాటుతున్న ఇసుక

- యథేచ్ఛగా రవాణా
- పట్టించుకోని అధికారులు
- జిల్లాలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

సత్తుపల్లి ,జనవరి 3, మనం న్యూస్

ఇసుక ఈ పేరు వింటేనే పేదవారి గుండె పగులుతుందిధళారుల జేబు నిండుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు పేర్లు చెప్పి ధళారులు ఇసుకను అక్రమంగా జిల్లా నుండి రాష్ట్ర సరిహద్దులు ధాటిస్తున్నారు -మిగతా 2లో..

ఆగి ఉన్న డీసీఎంను ఢీకొన్న టిప్పర్



ప్రమాదానికి కారణమైన లారీ

- ముగ్గురు మృత్యువాత
- మొండికుంటలో రోడ్డు ప్రమాదం
- ఆరుగురికి తీవ్ర గాయాలు
- పైపులైను పనులు నిర్వహిస్తుండగా ఘటన

-వివరాలు 2లో..



శివరాత్రి గోపయ్య మృతుని ఫోటో



తోడేటి భాగ్యారావు

బ్రాడ్‌బ్యాండ్ విస్తరణకు
ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

- పార్లమెంటులో ఎంపీ పొంగులేటి ప్రశ్న
- సమ్మక్క సారలమ్మ జాతరకు నిధులు కేటాయించండి
- కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖ

-వివరాలు 16 లో..





కోడిపందేల రాయుళ్ల అరెస్ట్

- ఐదు కోడి పంజులు, ఏడుగురి సభ్యుల అరెస్ట్
- 17 మంది పరారీ
- 10 టన్నుల బెల్లం పట్టివేత

- వివరాలు 2లో..



కోడిపందేలు నిర్వహిస్తున్న నిర్వహకులు

ఆగి ఉన్న డీసీఎంను ఢీకొన్న టిప్పర్

అశ్వాపురం జనవరి 3 మనం న్యూస్: మండల పరిధిలోని మొండికుంట కట్టుకాలువ వద్ద బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతిచెందారు.ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులంతా ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం,గూంటూరు ప్రాంతానికి చెందిన పైపులైను వర్క్ కూలీలు.సంఘటనకు సంబందించిన వివరాలు ఇలా వున్నాయి.పశ్చిమ గోదావరికి చెందిన కూలీలు మండలంలోని మొండికుంలో వుంటూ బిఎస్ఎన్ఎల్ పైపులైను పనులు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో తెల్లవారుజామున గుంటూరు నుండి డిసిఎమ్ వ్యానులో వచ్చిన పైపు బెండిలను దించే సమయంలో మణుగూరుకొత్తగూడెం జాతీయ రహదారి ప్రక్కన వ్యాన్ నుండి బెండిలను దించుతుండగా మణుగూరు నుండి కొత్తగూడెం వైపు వెళుతున్న టిప్పర్ డిసిఎమ్‌ను వేగంగా ఢీకొట్టడంతో కొవ్వూరుకు చెందిన శివరాత్రి గోపయ్య(45),గూంటూరుకు చెందిన వ్యాన్ డ్రైవర్ తోడేటి భాగ్యారావు(25)లు అక్కడికక్కడే మృతి చెందగా జంగారెడ్డిగూడెంకు చెందిన మరో కూలి సన్యాసిపేట కనకారావు(46) భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఈ సంఘటనలో జంగారెడ్డి గూడెంకు చెందిన కూలీలు శివరాత్రి రామచంద్రయ్య,శ్రీనివాస్,తురకా వెంకన్న,వల్లెపు భద్రాజీ,సంపంగి వెంకటేష్,బెజవాడ రాజులుకు తలకు గాయాలయ్యి,కాళ్లు,చేతులు విరిగి తీవ్రగాయలపాలయ్యారు.ప్రమాద సమాచారం తెలుసుకున్న అశ్వాపురం సిఐ అల్లం నరేందర్,ఎస్ఐలు రవి,రాంజీలు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి కారణమైన లారీ నెం ఎపి 20ఎక్స్3991 ఈ ప్రమాదానికి లారీ డ్రైవర్ అతివేగమే కారణమని భావిస్తున్నారు.మణుగూరుకి చెందిన లారీ డ్రైవర్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మృతదేహాలకు పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం తరలించారు.మృతుల బంధువు వీరాస్వామి ఫిర్యాదు మేరకు డిఎస్పీ సాయిబాబా పర్యవేక్షణలో సిఐ అల్లం నరేందర్,కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

పురపాలక సంఘంలో అవినీతి జలగలు

మున్సిపాలిటి పరిధిలో ఇండ్లను నిర్మించుకోవాలంటే ముడుపులు ఇవ్వందే పనులు జరగడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇంటినెంబర్ల కేటాయింపుల్లో ఇదే పరిస్థితి నెలకొంది.స్థానికంగా ఉన్న రియల్ఎస్టేట్ వ్యాపారులతో లావాదేవీలు జరుపుతూ అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారుతున్నారు. నిబంధనల ప్రకారం 1/70 యాక్ట్ పరిధిలో ఎలాంటి ఆస్తి మార్పిడిలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు జరపకూడదని నిబంధనలు వున్నప్పటికి వాటిని తుంగలో తొక్కుతూ వారు ఆడింది ఆటగా పాడిం ది పాటగా సాగుతుంది. సదరు దరఖాస్తు దారుడు ఆస్తి మార్పిడి నిమిత్తం మన్సిపాలిటి కమీషనర్‌కు అర్జి చేసుకుంటే ఆ దరఖాస్తును రెవెన్యూ లేక టౌన్ ప్లానింగ్ సిబ్బందికి తరలించిన తర్వాత సంబంధిత అధికారులు సర్వే చేసి మున్సిపాలిటి కమీషనర్‌కు నివేదిక అందచేయాల్సి ఉంటుంది. అలా కాకుండా పై అధికరికి తెలియకుండా సదరు దరఖాస్తు దారున్ని పలుమార్లు కార్యాలయం చుట్టు తిప్పించుకొని ముడుపులు ఇవ్వందే పనిచేయమని ఆరోపణలు అధికారులపై వస్తున్నాయి. ఈ మధ్యకాలంలో ఓ సూపర్ మార్కెట్, ఓ సెల్‌షోరూం యాజమానుల నుండి భారీగా ముడుపులు తీసుకున్నారని సమాచారం.

ఇంటిపన్నుల్లో అవకతవకలు..

మున్సిపాలిటి పరిధిలో నిర్మాణమై ఉన్న ఇండ్లకు పన్నులు విధించడంలో అధికారులు తేడాలు చూపిస్తున్నారు. ఒకే ఏరియాలో ఒకే పోర్షన్లలో మూడు గదుల నిర్మాణం ఉంటే ఒక పోర్షన్‌కు ఒక రేటు, మరో పోర్షన్‌కు మరో రేటు విధిస్తూ తేడాలు చూపిస్తున్నారు. ఆర్థికంగా ఉన్న వ్యక్తికి అధికంగా ఇంటిపన్ను విధించడం, వారు అర్జి చేసుకుంటే అధికారులే సెటిల్‌మెంట్ చేసి పన్నులు తగ్గియం జరుగుతుంది. ఇక సామాన్యుల పరిస్థితి చెప్పనక్కర్లేదు 5వేల పన్ను విధిస్తే ఇదేమిటని ప్రశ్నిస్తే కొలతలు కొలిచి పన్నులు విదిస్తామంటూ బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని సామాన్యులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి మణుగూరు మున్సిపాలిటిలో అవినీతికి పాల్పడుతున్న అధికారులపై సీడీయంఏ, ఆర్డీయంఏ, స్పెషల్ ఆఫీసర్ దృష్టిసారించి మణుగూరు మున్సిపాలిటి అధికారులపై దృష్టి సారించి అవినీతికి పాల్పడే వారిని గుర్తించి చర్యలు చేపట్టాలని మణుగూరు మున్సిపాలిటి ప్రజలు కోరుచున్నారు.



మున్సిపాలిటి కమీషనర్ వివరణ...

ఇంటిపన్నులు, ఆస్తి మార్పిడీల విషయంలో ఫిర్యాదులు అందాయని , అధికారుల పై త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. అనారోగ్యంతో సెలవుల్లో ఉండడం వలన నాకు తెలియకుండా జరగిన విషయాలపై దర్యాప్తుచేసి వివరాలు వెల్లడిస్తానని తెలిపారు. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటానని వెల్లడించారు.

కోడిపందేల రాయుళ్లు అరెస్ట్

కల్లూరు రూరల్ జనవరి 3, మనం న్యూస్ : మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో పంగిడి చెరువు వద్ద కోడిపందేలు జరుగుతున్నాయని సమాచారం తెలుసుకున్న పోలీసులు ఎస్ఐ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. మొత్తం 24 మంది పందేలు నిర్వహించినట్లు తగిన వీడియో, ఫొటోలు ఆధారాలు ఉన్నాయన ఎస్ఐ పవన కుమార్ తెలిపారు. దాడిలో రెండు ద్విచక్రవాహనాలను, ఐదు కోడి పంజులను, ఏడుగురు సభ్యులను అరెస్ట్ చేశారు. మిగతా 17 మంది పరారీలో ఉఆననరని, వారి వివరాలు తమ వద్ద ఉన్నాయని ఎస్ఐ తెలిపారు. అరెస్టయిన వారిలో భూక్యా భద్రు, భూక్యా పంతులు, పుట్టబంతి సాంబయ్య, ఇస్లావత్ బాల్యా, ఎనుముకుల రాంబాబు, తల్లపురెడ్డి పుల్లారెడ్డి ఉన్నారు.

10 టన్నుల బెల్లం పట్టివేత

కల్లూరు నుండి బెల్లం తారీ వెళ్తున్న సమాచారం తెలుసుకున్న ఎస్ఐ పవన్ కుమార్ బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంఆ పది టన్నుల బెల్లం ఉన్న లారీని పట్టుకున్నారు. ఈ బెల్లం లోడ్ విలువ సుమారు 4 లక్షల వరకు ఉంటుందని అంచనా. ఇంత అధిక మొత్తంలో బెల్లం రవాణా చేయడం అక్రమమని, ఎక్సైజ్ శాఖ వారికి బెల్లాన్ని అప్పగించారు.

మొదటి పేజీ తరువాయి..

తోడుకున్నోడికి తోడుకున్నంత

అదికూడా సరైన అనుమతి పత్రాలు లేకుండా ఒకవేళ ఎదో ఒక పత్రం ఉన్నా వాటిపై తెల్ల సిరా(వైట్‌నర్)తో తేదిలను సరిచేసి ట్రిప్పు మీద ట్రిప్పు మూడు ట్రిప్పులు అన్న చందంగా

పట్టుబడే వరకు తిరుగుతున్నారు వడించేవాడు మనవాడైతే బంతిలో ఎక్కడ కూర్చున్న పర్వాలేదు అన్న చందంగా అధికారులు మనవారే ఎవ్వరూ రారు అనే ధీమాతో తమ ట్రాక్టర్లను ఇష్టం వచ్చినట్టు తిప్పుతున్నారు ఇదేవిధంగా గత రెండు రోజుల నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని జగన్నాధపురం,ములకలపల్లి,కొత్త గంగారం తదితర గ్రామాలలోని వాగులు,నదులు,ఆడవులు, ఇలా తమకు కావలసిన ఇసుకను వారికి ఇష్టం వచ్చినట్టు ఇష్టారాజ్యంగా తవ్వుకుంటున్నారు, దినికి ఖమ్మం జిల్లా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అటవీ శాఖాదికారులు,రెవిన్యూ అధికారులు, పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు విస్వసనీయ సమాచారం

ఇక్కడ ఇసుకను అక్రమంగా తరలించే వ్యక్తి పేరు పెద్దన్న చేసేవి కూడా పెద్ద పెద్ద పనులే అంతా తానై చక్రం తిప్పుతూ అడిగిన వారిని బెదిరిస్తూ రాజకీయ నాయకుల పేర్లు వాడుకుంటూ అక్రమంగా వ్యాపారిన్ని సక్రమమే అనికుంటూ జోరుగా ఇసుక దందాను ధర్జాగా చేస్తున్నాడు,నిబంధనల ప్రకారం ఒక అనుమతి పత్రం ఒక ట్రిప్పుకే పరిమితం అదికూడా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరకే అనుమతి ఉన్నా అన్ని నిందనలను తుంగలో తొక్కుతూ అడ్డం వచ్చిన వారిని అమ్మాయ్యాలతో సరిచేస్తూ ఇసుక ధందాను మూడు పువ్వులూ ఆరు ఇసుక ర్యాంపులుగా తన ధంధాని కొనసాగిస్తున్నాడు ఇతనికి ఖమ్మం జిల్లా సత్తుపల్లి,పరిసర గ్రామాలలోని ఇసుక బ్రోకర్లు సహకారం అందిస్తున్నారు జిల్లా సరిహద్దు దాటితే అడగవలసిన అధికారులు ట్రిప్పుకు 500 వందల వరకు వసూల పర్వం సాగిస్తూ నిమ్మకు నీరేత్తినట్లు ఉండటం అడిగిన వారిని అడ్డు తప్పించే ప్రయత్నంలో భాగంగా వారిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ సకలకళలు పోషిస్తూ ఇసుకను భంగారంలా మారుస్తున్నారు అంతేకాకుండా నా అనుకున్న వారికి ఒకే బిల్లు మీద అధిక ట్రిప్పులు పండుగ ఆఫర్‌లా ఇస్తూ పరాయి అనుకునే వాడిని నియమ నిబంధనలతో బెదిరిస్తూ పెద్దన్న ఒక పెద్ద మనిషిలా చక్రం తిప్పుతున్నాడు,ఇసుక కొరతను ఉందని ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చేప్పే అధికారులు ఈ పెద్దన్న విషయంలో మాత్రం కఠిన అనే పదానికి కారుణ్యం అని పదం జోడిస్తూ చర్యలు ఆపి సపర్యలు చేస్తున్నారు అడపాదడపా ఒక్కో ట్రాక్టర్‌ను పట్టుకున్ని ట్రాక్టర్ యజమానులను ఇబ్బందులకు గురి చేసే అధికారులు ఈ పెద్దన్న విషయంలో మాత్రం ఎందుకు మాట్లాడటం లేదో అర్ధం కావటం లేదని ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజక వర్గ పరిదిలోని ట్రాక్టర్ యాజమానులు తమ గోడు వేళ్ళబోసుకుంటున్నారు ఎండాకాలం వచ్చేస్తుంది మన నియోజకవర్గ పరిదిలో కూడా వాగులు, వంకలు వర్షాకాలం పూర్తి స్థాయిలో ప్రవహించి ఇసుకను మోట వేసి ఉంచినాయి వరికోతలు పూర్తవగానే వాటిని చేరుకోవటానికి అడ్డదారులు కూడా పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తలు పాటించకపోతే ఇక్కడ కూడా ఇసుక మాఫియా విజృంబించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి .

అధికారులు నిద్రమత్తు వదిలి త్వరగా మెలుకోకపోతే తెలంగాణా రాష్ట్రానికి రావలసిన కొద్దిపాటి రాబడి కూడా అడ్డదారి తొక్కే అవకాశాలు ఉన్నాయి ఇప్పటి నుంచే సత్తుపల్లి ప్రాంతాలలో ఉన్న పలు ఇసుక బ్రోకర్లు దళారులు ఈ వాగులపై కన్నేసి అదును కోసం ఎదురు చూస్తున్నారు.

ఒక్కసారి సందు దొరికితే బ్లాక్ మార్కెట్‌లో 4 వేల నుండి 5 వేల వరకు అమ్మటానికి ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు ఇప్పటికే పెద్ద నోట్ల రద్దుతో ఆర్ధికంగా చితికి పోయిన పేదలు ఇప్పుడు ఇసుక మాఫియా దెబ్బకు దమ కలల సౌధాని నిర్మించుకోలేని నిస్సహాయ స్ధితిలో ఉన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే డబుల్‌బెడ్ రూం ఇళ్ళు ఎంతమందికి వస్తాయో తెలియని పరిస్థితి ఒకవేళ వచ్చినా అందరికి రావు కనుక ఉన్న కొద్దిపాటి డబ్బుతో ఇల్లు నిర్మించుకుందాం అంటే ముఖ్యంగా కావలసిన ఇసుక భారి స్థాయిలో ధర పలకటం అదే మాదిరి ధరకు తగ్గ నాణ్యత లేకపోవటంతో బీద ప్రజలు తమ కలల సౌదాన్ని కలలోనే ఊహించుకుంటున్నారు నదులలో దొరికే ఇసుకను తక్కువ ధరకు దక్కించుకున్న ధళారులు పేద ప్రజలకు అంధించే విషయంలో మాత్రం జాలి,దయ,కరుణ అనే మాటలను ప్రక్కన పెట్టి నిర్లక్ష్యంగా తమ సామ్రాజ్యాన్ని విచ్చలవిడిగా విస్తరిస్తున్నారు పేదవాడు తల దాచుకోవటానికి రెండు గదులు కట్టుకోలేని నిస్సహాయస్థితిలో ఉంటే ఉన్నవాడు అపార్ట్‌మెంట్‌ల మీద అపార్ట్‌మెంట్‌లు కట్టుకుంటుండటంతో ధళారులు ఎక్కువ శాతం ఉన్నవాడికే ఇసుకను ఎక్కువ ధరకు అందిస్తున్నారు అంత ధర పెట్టి ఇసుక కొనలేని పేద వాళ్ళ ఇళ్ళు నియోజకవర్గ పరిదిలో వేల్లలోనే ఆగిపోయి మొండి గోడలు దర్శనమిస్తున్నాయి. పేద ప్రజల ప్రభుత్వం మాది,బంగారు తెలంగాణ తెస్తాం అన్న నాయకులు మాత్రం బంగారాన్ని ఉన్న వాళ్ళకు ఇస్తూ పేద ప్రజల ప్రభుత్వాని ,పేద ప్రజలను ఓట్ల కోసం వాడుకుంటున్నారు ఈ ఇసుక దందాను అధికారులు కట్టడిచేస్తారో లేక ప్రభుత్వాలు కట్టడి చేస్తాయో అని చూస్తు ఉండటం తప్ప పేద ప్రజలు చెయ్యగలిగింది ఎమి లేదు ఇప్పటికైనా ఈ ఇసుక మాఫీయాను పూర్తి స్థాయిలో కట్టడి చెయ్యకపోతే ఇసుక మాఫియా దెబ్బకు ప్రభుత్వాలు నేలకూలినా ఆశ్చర్యపోనకర్లేదు

ఐసీడీఎస్ సిబ్బంది పెండింగ్ బిల్లులను పరిష్కరించాలి

సిఐటియు కామేపల్లి మండల ప్రాజెక్టు అధ్యక్షురాలు డి.పాపారాణి

కామేపల్లి జనవరి03,మనం న్యూస్ : కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న సెంటర్ల అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలను పరిష్కారించి ఆదుకోవాలని కామేపల్లి మండల సిఐటియు ప్రాజెక్టు అధ్యక్షురాలు డి.పాపారాణి కోరారు.బుధవారం కామేపల్లిలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. 1సంవత్సరం టిఎ బిల్లులు అందించాలని,4నెలల ఆరోగ్య లక్ష్మీ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ,22నెలల గ్యాస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్న వాటిని పరిష్కా రించాలన్నారు.బిల్లులు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని,వాటి పరిష్కారానికి సంబంధిత అధికార చొరవ చూపి సిబ్బందికి అందే విధంగా కృషి చేయాలన్నారు.పలు సమస్యలతో కూడిన పెండింగ్ బిల్లులకు సంబంధించిన వివరాల వినతి పత్రాని కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి పి.విజయలక్ష్మీకి అందించామని,బిల్లులను సకాలంలో అధికారులు అందించి సిబ్బందికి చేయూతనివ్వాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు కామేపల్లి మండల యూనియన్ సభ్యులు వై.జ్ఞానమ్మ,పి .ఉపేంద్ర మ్మ,ఎస్. సుజాత,వ.సంత,చిలకమ్మ,కోటమ్మ,నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఆటో స్టార్టర్ల తొలగింపుపై రైతులకు అవగాహన సదస్సు



తల్లాడ జనవరి 03 మనం న్యూస్: మండల పరిధిలోని కుర్నవల్లి,బస్వాపురం మరియు తెలగవరం గ్రామాల్లో వ్యవసాయశాఖా అధికారి శీలం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంటల అవసరాలకు తగినంత నీటిని మాత్రమే వాడుకోవాలని,ఆటోస్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించుకోవాలనీ ఆరతడి పద్దతులలో పంటల సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించడే కాకుండా భూగర్భ జలాలు కాపాడుకోవచ్చని,సూక్ష్మ పోషక లోపాలను అధిగమించవచ్చన్నారు.ఈ సదస్సులో గ్రామ కోఆర్డినేటర్లు అన్నెం వెంకటేశ్వరరెడ్డి, మహ్మద్ బీబీ,గొల్లమందల రామారావు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు వెంకటమ్మైబు,రమాదేవి,మువ్వా మురళీధర్‌రావు,రైతులు,ఓఈఓలు నాగేశ్వరరావు,నాగుల్‌మీరా,గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ అరెస్ట్‌కు నిరసనగా ధర్నా

బోనకల్ జనవరి 3, మనం న్యూస్ : మందా కృష్ణ మాదిగ తలపెట్టిన దీక్షను భగ్నం చేసి అరెస్ట్ చేసినందుకు నిరసనగా ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి గద్దల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ డిమాండ్‌తో శాంతియుతంగా దీక్ష చేస్తున్న పోలీసులు భగ్నం చేసి అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమేనన్నారు. అక్రమ అరెస్టులు ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ బోనకల్‌మండల అధ్యక్షులు కోట హనుమంతరావు, నాయకులు మందా నాగరాజు, తోటపల్లి కృష్ణ, బాలస్వామి, నాగరాజు, కోట కొండా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలలో సావిత్రిబాయి పులే జయంతి

అశ్వాపురం జనవరి 3 మనం న్యూస్ :బుధవారం సావిత్రిబాయి పులే 187వ జయంతి సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ అశ్వాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో జెడ్‌పిఎస్‌ఎస్ మల్లెలమడుగు పాఠశాలలో సభ నిర్వహించారు.ఈ సభకు యుటిఎఫ్ సీనియర్ నాయకురాలు శ్రీమతి పి.కనకలక్ష్మి అధ్యక్షత వహించారు.సావిత్రిభాయి పులే ఆనాటి కాలంలోనే మహిళాభ్యున్నతికి బాటలు వేసారని పేర్కొన్నారు.దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయినిగా పనిచేస్తూ,47 పాఠశాలలు నెలకొల్పి ఎందరికో విద్యనందించారన్నారు.సావిత్రిభాయి పులే జీవితంను ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కె.భూలక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి యం రాజులు,సహాధ్యక్షులు బి.బలయ్య,మండల కార్యదర్శులు ఎస్.రాజశేఖర్, బి.వెంకన్న,మండల నాయకులు డి.కోట్యా ,యం.స త్యనారాయణ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.భూలక్ష్మి పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగను విడుదల చేయాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా నేత పగిడిపల్లి ప్రభాకర్



మాట్లాడుతున్న పగిడిపల్లి ప్రభాకర్

కామేపల్లి జనవరి03, మనం న్యూస్ : ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణమాదిగను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాల ని,ఎంఆర్‌పిఎస్ జిల్లా నేత పగిడిపల్లి ప్రభాకర్ తెలిపారు.బుధవారం కామేప ల్లి మండలం కొత్తలింగాల గ్రామంలో ఎంఆర్‌పిఎస్ మండల కార్యకర్తలు వినూత్న తరహాలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాటా్లడుతూ ప్రభుత్వం బేషరతుగా అక్రమంగా అరెస్టు చేసిన మంద కృష్ణమాదిగను విడుదల చేయాలన్నారు.రాజహింసను ప్రతిఘటించాలని,అక్రమ అరెస్టులను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కార్యకర్తలు శాంతి యుతంగా ఆందోళన చేస్తున్నప్పటికి ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని తెలిపారు. తెలుగు రాష్ట్రాలు ఏపి, తెలంగాణలకు ముఖ్యమంత్రులైన నారా చంద్రబాబునాయుడు,కె.చంద్రశేఖర్‌రావు తలుచుకుంటే ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించడం సాధ్యమవుతుందని తెలిపారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఢిల్లీకి అఖిల పక్షాన్ని తీసుకువస్తే ప్రభుత్వంతో సంప్రదించి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విధంగా కృషి చేస్తానని భాపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రెండు రాష్ట్రాల సిఎంలు అఖిల పక్షంతో ఢిల్లీకి వెళ్లితే పార్లమెంట్‌లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం జరుగుతుందని అన్నారు. ఏళ్ల తరబడిగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణ చట్టం పై ఆంధ్ర,తెలంగాణ ముఖ్యమంత్రులు సానుకూలంగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఎస్‌సి వర్గీకరణ ఉద్యమంలో మాదిగలు పాల్గొన్నాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సీలోని అన్ని కులాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని,1956లో కూల్ కమిషన్ స్పష్టం చేసినప్పటికి ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ వర్గీకరణకు రాష్ట్రం ప్రభుత్వం మద్దతు తెలిపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ ప్రతినిధులు పాటిబండ్ల ప్రసాద్,గుండ్ల మరియమ్మ, కె.రజిని,యశోద,శైలాజా,సులోచన,లక్ష్మీ,పగిడిపల్లి సతీష్,దాసరి సురేష్, కోటేశ్వరరావు,సుధాకర్, చిరంజీవి, రాము తదితరులు పాల్గొన్నారు.

8న మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం

- కామేపల్లి ఎంపిడివో పి.విజయ



మాట్లాడుతున్న ఎంపిడిఓ విజయ

కామేపల్లి జనవరి03,మనం న్యూస్ : కామేపల్లి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంను ఈ నెల 8న ఉదయం 10.30గంటలకు ఎంపిపి మాళోత్ సరిరాంనాయక్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు కామేపల్లి ఎంపిడివో పి.విజయ తెలిపారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు.ఈ సమావేశానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సకాలంలో హజరై విజయవంతం చేయాలని కోరారు.ప్రభుత్వ శాఖల పనితీరు,అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు,తీరుతెన్నుల పై సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి కామేపల్లి జెడ్పీటిసి మేకల మల్లిబాబుయాదవ్ హజరవుతారని తెలిపారు. సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, అధికారులు సకాలంలో హజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.మండల స్థాయి అధికారులు సమగ్ర సమాచారంతో పాటు ప్రగతి నివేదికలతో విధిగా హజరు కావాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి ఇఓఆర్‌డి పి.ఉమకుమారి,మండల పరిషత్ సూపరిండెంట్ జిఎస్‌ఆర్ మూర్తి,పంచాయితీ కార్యదర్శులు వీరాబాబు,రాయల కరుణాకర్, యాకలక్ష్మీ,సర్పంచ్‌లు భూక్యా శంకర్,బానోత్ కస్తూరిభాయి,మండల పరిషత్ సిబ్బంది చారి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దోమతెరలు పంపిణీ



దోమతెరలు పంపిణీ చేస్తున్న డా.హరీష్.

అశ్వారావుపేట టౌన్, జనవరి3 (మనంన్యూస్)గుమ్మడవల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డా.హరీష్ బుధవారం కొత్తూరు,గుమ్మడవల్లి గ్రామాల్లో ప్రజలకు దోమతెరలను పంపిణీచేశారు. ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండటానికి వైద్యశాఖ ఆధ్వర్యంలో 250కుటుంబాలకు దోమతెరలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా డా.హరీష్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. దోమ కాటు వలన మలేరియా,టైఫాయిడ్, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు సంక్రమిస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉడాలన్నారు. ఈదోమ తెరలను దోమల బారిన పడకుండా వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పివి రమణారావు, హెల్త్ అసిస్టెంట్ సీహెచ్ భాస్కర్, ఎఎన్‌ఎం రేవతి, ఆశా కార్యకర్త చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ విప్లవ స్త్రీ సావిత్రి



నిరుపేదలకు పండ్లు పంపిణీ చేస్తున్న యవజన సంఘం అధ్యక్షులు మగ్బుల్‌పాషా

తల్లాడ జనవరి 03 మనం న్యూస్: మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో అభ్యుదయ యువజన సంఘం ఆధ్వర్యంలో భారతదేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు,అభ్యుదయరాలు సావిత్రి బాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకోని బహుజన వికలాంగ మతిస్థిమితం లేని నిరుపేదలకు పండ్లు దానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యవజన సంఘం అధ్యక్షులు మగ్బుల్‌పాషా మాట్లాడుతూ విద్యలేక వివేకము తగ్గింది, వివేకం లేక నీతి తగ్గింది,నీతి లేక పురోగతి ,పురోగతి లేక సంపద తగ్గింది,సంపద లేక శూద్రులు స్త్రీలు వెనుకబడి పోయారని ఇంత అనర్దము అవిద్య వల్ల జరిగిందని ప్రజలను చైతన్య పరుస్తూ రండి చదువుకోవడానికి అని ప్రచారం చేస్తూ 1846 నుండి 1876 వరకు పూలే జంట 50కిపైగా పాఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈలప్రోలు నర్సింహరావు,షేక్ నాగుల్‌మీరా హనుమం తు,షేక్ మోహిన్ పాషా,గౌరి,రఫి,కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిభాయి పూలే 187వ జయంతిని ఘనంగా నిర్వహించిన టిఎల్‌పిఎస్ఎస్

పాల్వంచ, జనవరి 3, మనంన్యూస్: పాల్వంచ మండలంలోని సోములగూడెం గ్రామపంచాయితీలో గల కొమరంభీం కమ్యూనిటీ హాల్ నందు తెలంగాణ లబ్దిదారుల పౌరసేవా సమితి ఆధ్యక్షులు తాళ్ళూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే 187వ జయంతిని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కొత్తగూడెం జిల్లా బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ముదురుకోళ్ళ కొషోర్ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు అంకినేని ప్రసాద్ ముఖ్యఅతిధిగా విచ్చేసారు. సావిత్రిభాయి పూలే చిత్రపటానికి తెలంగాణ విశ్వబ్రహ్మణ సంఘం రి.నెం. 459/08 భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పూలమాలవేసి సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాళ్ళూరి సత్యనారాయణ మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే మహరాష్ట్రంలో జన్మించారని అమే అట్టడుగు వర్గాల మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు కోసం పోరాడిన దీర వనిత అన్నారు. స్త్రీల చదువుల కొరకు 1848న బహుజనుల అందరి కొసం దేశంలో మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారు. మొదటి మహిళ ఉపాధ్యాయురాలు కూడా ఈమనే ఆమె జివిత కాలంలో మొత్తం 52పాఠశాలలో ప్రారంభించి ఎంతో మంది స్త్రీలకు అక్షరజ్ఞానం కల్పించారు. దేశంలో అనేక చోట విద్యావ్యాప్తికి భర్త ప్రోత్సాహంతో ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సున్నం రాము, వెంకటేశ్వరరావు, భద్రాచారి, సత్యనారాయణ, ఉమర్, సంపత్ కుమార్, మున్న, ఖాజా,శ్రీను పాల్గొన్నారు.

బలహీన వర్గాల సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే

కొత్తగూడెం టౌన్, జనవరి 3, మనంన్యూస్: సావిత్రిభాయి పూలే 187వ జయంతి సందర్భంగా స్థానిక రామచంద్ర హైస్కూల్‌లో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరు సత్యనారాయణ జిల్లా కన్వీనర్ రెడ్డిమళ్ల వెంకటేశ్వరావు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ భారతదేశ తొలి మహిలా సంఘ సంస్కర్త అని మొదటి మహిళా ఉపాధ్యాయుని అని పీడిత ప్రజలు స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రి భాయి పూలే యుక్త వయస్సులోనే సౌఖ్యాలను వదిలి దళితులకు పాఠశాలలు, హాస్టళ్లు సొంతంగా నిర్వహించిన దీరా దాత్తురాలు కులం, వర్గం, లింగ వివక్ష లేకుండా అందరికి సమాన హక్కు కల్పించాలని 18వ శతాబ్దంలో వితంతువివాహలు, సతీసహగమనం, నిరక్షరాస్యత నిర్మూలన మొదలగు సంఘ సంస్కరణలు పెట్టి శాద్రకుల బాలికలకు పాఠశాలలు నిర్వహించి వారి విద్యా వ్యాప్తి కి సహకరించిన సావిత్రిభాయి పూలే మనకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు సాంబ సురేంధర్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు బండి రాజు గౌడ్, జిల్లా కార్యదర్శి, కురిమెళ్ల శంకర్, దుర్గయ్య,శ్రీను విద్యార్థులు పాల్గొన్నారు.

10మంది వ్యక్తుల మీద కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్



కొత్తగూడెం టౌన్, జనవరి 3, మనంన్యూస్: బుధవారం కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ ఎస్ ఎం అలి ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని సూపర్‌బజార్ సెంటర్, ఎంజి రోడ్, పెద్ద బజార్, చిన్న బజార్, లేపాక్షి రోడ్ నందు పుట్ పాత్‌ను ఆక్రమించిన వారిని ట్రాఫిక్ కు అంతరాయం కలిగేలా చేసిన 10మంది వ్యక్తుల మీద కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ చేసి కోర్టులో హాజరు పర్చడం జరిగింది. అంతేకాక మళ్లీ ఈ విధంగా చేసినచో ఎఫ్ఐఆర్ నమోదు చేసి వస్తువులను జప్తు చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ, తన సిబ్బంది పాల్గొన్నారు.

టీ మాస్ గ్రామాధ్యక్షుడిగా ఇస్నేపల్లి రవి

వైరా రూరల్ జనవరి 03, మనం న్యూస్ : టీమాస్ గండగలపాడు గ్రామాధ్యక్షులుగా ఇస్నేపల్లి రవి, ఉపాధ్యాక్షులుగా పల్లెబోయిన నరేంద్రలను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది.మంగళవారం గండగలపాడు గ్రామంలో జరిగిన టీమాస్ ఆధ్యయన సర్వే అనంతరం 20 మంది కమిటి ఏర్పాటు చేయటం జరిగింది. కమిటి సభ్యులు వీరే మేరుగు చిన్న నాగరాజు, తుడుం రమేష్, గుమ్మా నరసింరావు, మేరుగు కృష్ణ, పూర్ణకంటి జీవరత్నం, బి కృష్ణార్జున్‌రావు, చేబ్రొలు సురేష్, గోడ్ల రామారావు, పల్లెబోయిన వెంకటేశ్వర్లు షేక్ గౌస్, బోడ్డు త్రివేణి, మేరుగు శ్రీకాంత్, బంకా నాగేంద్ర, బోల్లేపోగు జయమ్మ, పాపగంటి రాంబాబు, రాచబంటి విజయ, బెజవాడ సరోజీని, ఇనపసూరి రామారావు ఉన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ లోన్లు లాటరీ ప్రక్రియలో అందజేత



- 1నుండి 9 డివిజన్లలో సభలు నిర్వహణ

పాల్గోన్న నగరపాలక మేయర్, కమీషనర్, ఎస్సీ కార్పోరేషన్ ఇడి

ఖమ్మం జనవరి 03, మనం న్యూస్; ఖమ్మం నగరంలో ఎస్పీ కార్పోరేషన్ లోన్లు లాటరీ ప్రక్రియ ద్వార అభ్యర్ధులకు అందజేశారు. బుధవారం స్థాని 1వ డివిజన్ నుండి 9వ డివిజన్ లో ఎస్సీలు ఎక్కువగా ఉన్న వాటిని ఎంచుకొని నగరపాలక సంస్థ మేయర్ పాపాలాల్,కమీషనర్ ఆద్వర్యంలో భలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైనా లబ్ధిదారులకు లాటరీ ప్రక్రియ నిర్వహించి డ్రా లో గెలుపొందిన వారికి ఋణాలు మంజురు చేస్తారు. ఎస్సీలు ఎక్కువగా ఉన్న ప్రదేశాలను ఎంచుకొని అక్కడ యూనిట్లను కేటాయిచడం జరుగుతుందని లబ్ధి దారులకు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ రామేశ్వర్, ఎస్సీ కార్పోరేషన్ ఇడి శర్మ, తొమ్మిది డివిజన్ల కార్పోరేటర్లు, తదితరులు పాల్గోన్నారు.

రవాణా రంగ కార్మికులను దోచుకుంటున్న ప్రభుత్వం

కొత్తగూడెం టౌన్, జనవరి 3, మనంన్యూస్: జరిమాణాల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రవాణా రంగ కార్మికులను దోచుకొని ఖజానా నింపుకుంటున్నారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబ శివ రావు ఆరోపించారు. శేషగిరిభవన్‌లో బుధవారం జరిగిన ఏఐటియుసి అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ డివిజన్ సమావేశంలో ఆయన మాటాడారు. గతంలో ఉన్న జరిమాణాలలో నాలుగు రెట్లు పెంచి వాహన దారులకు నరకం చూపిస్తున్నారని అన్నారు. విదేశాల్లో అమలవుతున్న రోడ్ సేఫ్టీ బిల్లును దిగుమతి చేసుకొని దేశ, రాష్ట్ర ప్రజలను రుద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయన్నారు. సరైన సౌకర్యాలు, సమాజంలో విద్యాస్థాయి, నిరుద్యోగం, అవినీతికరమైన యంత్రాంగం లాంటి వాటిని దృష్టిలో పెట్టుకొని రోడ్ సేఫ్టీ బిల్లును ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పెట్రోల్ డీజిల్‌పై జిఎస్టీ విధించకపోవడంతో ఆటో, ట్యాక్సీ ,లారీ డ్రైవర్లు యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పెట్రోల్ రూ.26లు, డిజిల్ రూ.21లకు అందించాల్సిన ప్రభుత్వాలు వాటిపై 57శాతం పన్నులు వసూలు చేస్తూ ప్రజలను దోచుకుంటున్నాయన్నారు. ఇందన



ధరలను జీఎస్టీలోకి చేరిస్తే ధరలు రెండింతలు తగ్గుతాయనే కుట్రతోనే జిఎస్టీలోకి చేర్చలేదన్నారు. ధరలతో ప్రజలు ఇబ్బందులకు గురౌతుంటే మంత్రులు, ప్రజాప్రతినిధులు మాత్రం లక్షల్లో వారి వేతనా లను, అలవెన్సులను పెంచుకొని భోగాలు అనుభవిస్తున్నారని ఆరోపించారు.

ఏఐటీయుసీలో 30మంది ఆటో కార్మికులు చేరిక



ఏఐటీయూసీలో చేరుతున్న ఆటో కార్మికులు

కొత్తగూడెం టౌన్, జనవరి 3, మనంన్యూస్: చుంచుపల్లి మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన 30మంది ఆటో కార్మికులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాష సమక్షంలో బుధవారం ఏఐటియుసి అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్‌లో చేరారు. వీరికి నాయకులు ఏఐటియుసి శాలువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా మాట్లాడుతూ సమస్యల పరిష్కారంకోసం ఆటో రంగ కార్మికులు సమిష్టిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిపిఐ, వామపక్షాల పోరాటాలతోనే భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించబడిందని అదే తరహాలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్రచట్టం కొసం పోరాడాలన్నారు. స్వయం ఉపాధికోసం ఆటో, రవాణా రంగాన్ని ఎంచుకున్న నిరుద్యోగులను ప్రభుత్వం ప్రోత్సహించాలని, ఫైనాన్స్ సంస్థల, పోలీసుల వేధింపులను అదుపు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ రకాల పన్నుల పేరుతో రవాణా రంగ కార్మికులపై కేంద్ర ప్రభుత్వం భారం మోపేందుకు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య, సూరిబాబు, భాస్కర్, జోసఫ్, హరినాధ్ తదితరులు పాల్గొన్నారు.

ఠాగూర్‌లో ఘనంగా సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలు



ఠాగూర్‌లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

వైరా జనవరి 03 మనం న్యూస్ :స్థానిక వైరా ఠాగూర్‌సంస్థలు ,ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 187జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి చిత్రపటానికి సంక్రాంత్రి రవి కుమార్ పుష్ప గుచ్చం ఉంచి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ మహిళసేవా మండల్ అనే మహిళ సంఘాని స్థాపించి స్త్రీలను చైతన్య పర్చినారని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ సంక్రాంతి సునీత రవికుమార్, సంక్రాంతి సంయోగిత, అధ్యాపకులు కృష్ణారావు, రామకృష్ణ ,రమేష్, గుంటుపల్లి కృష్ణ నాగలక్ష్మి, సునీత, బిస్సి, రేణుక రాణి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

మధు విద్యాలయంలో ....

స్థానిక మధు విద్యాలయలంలో సావిత్రి బాయి పూలే 187జయంతి వేడుకలను చైతన్య సంస్థల సెక్రటరీ మల్లెంపాటి వీరభద్రరరావు ప్రారంభించి మాట్లాడుతూ ఉన్నత వర్గాల బెదిరింపులకు అమె భయపడకుంగా దళిత, బాలికలకు ప్రత్యేక పాఠశాలకు ఏర్పాటు ,చేసి వారి ఆభ్యూనతికి కృషి చేశారని అన్నారు. ఈ సందర్భాంగా విద్యార్ధులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైతన్య విద్యా సంస్థల ఉపాధ్యాక్షులు ప్రసాద్ కరస్పాడెంట్ రంజీత్, ఆదిలక్ష్మి ,శారద ,పాఠశాల ఇంచార్జ్ బి అనీల్ విద్యార్ధులు పాల్గొన్నారు.

ప్రియుడి ఇంటిముందు బైఠాయించాన ప్రియురాలు


ప్రియుడి ఇంటిముందు బైటాయించిన దృశ్యం

ఆళ్ళపల్లి,జనవరి03మనం:ఏడు సంవత్సరాలుగా ప్రేమించాడు..ఎన్నడు విడువనని బాసచేశాడు..కామవాంఛలు తీర్చుకున్నాడు..పెండ్లికార్డులు కొట్టించాడు..తర్వాత నేను పెండ్లిచేసుకోను అని మొండికేస్తున్నాడు..డబ్బులు ఇస్తానని ఆశచూపుతున్నాడు.వివరాల్లోకి వెళితే..మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన ఎరం రాజబాబు 26సంవత్సరాలు,అదే గ్రామానికి చెందిన గొగ్గెల సమ్మక్క 23సంవత్సరాలు.గత డు సంవత్సరాలుగా వీరిద్దరు ప్రేమించు కుంటున్నారు.పెండ్లి చేసుకుంటామని ఇంట్లో వాళ్లకు తెలియజేయడంతో వారు వీరి ప్రేమను,పెండ్లిని ఇరు కుటుంబాలు నిరాకరించడంతో, ఇంట్లో వాళ్లకు తెలియకుండా పెండ్లి చేసుకుందామని బయటకు వెళ్లడంతో, పెద్దమనుసుతో ఆలోచించిన ఇరు కుటుంబాలు పెండ్లి చేద్దామని నిశ్చయించుకున్నారు.అదే క్రమంలో పెండ్లికార్డులు కూడా కొట్టించారు.ఇంతలో రాజబాబు,అతని కుటుంబ సభ్యులు మేము పెండ్లి చేసుకోము అని,నేను చేసిన తప్పులకు నష్ట పరిహారంగా డబ్బులు చెల్లిస్తా ననడం,నాపై కేసులు పెట్టుకోండి అనడంతో, సమ్మక్క,ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర మనస్థాపానికి గురైయ్యారు.గ్రామపెద్దల దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం చేయమని వేడుకున్నారు.గామపెద్దలు ఎంత చెప్పినా రాజబాబు కుటుంబం పెండ్లిచేసుకోమని ససేమిరా అనడంతో. .సమ్మక్క కుటుంబ సభ్యులకు అండగా మండ లంలో ఉన్న అఖిలపక్షం నాయకులు పూర్తిమద్దతుగా వారు వెన్నంటే నిలిచారు.ప్రేమించిన రాజబాబు ఇంటిమ ందు ప్రియురాలు సమ్మక్క,ఆమె కుటుంబ సభ్యులు, గ్రామస్థులు,మండల అఖిలపక్ష నాయకులు,భారత జాతీయ మహిళా సమాఖ్య బైటాయించి సమ్మక్కకు తగున్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అమ్మాయి గొగ్గెల సమ్మక్క మాట్లాడుతూ..ఏడు సంవత్సరాలుగా ప్రేమించు కున్నామ ని,పెండ్లిచేసుకుంటానని చెప్పి నన్ను మోసం చేసాడని ఆమె కన్నీరు పెట్టుకుంది.జేఏసీ మండల అధ్యక్షులు రేసు ఎల్లయ్య మాట్లాడుతూ..ప్రేమ, పెండ్లి అన్న పేరుతో నమ్మించి గత ఏడు సంవత్సరాలుగా సమ్మక్కను మోసం చేసిన రాజబాబుకు ఇది సరియైన పద్దతి కాదని ఆమెకు తగున్యాయం జరిగేంతవరకు ఆమెకు అండగా ఉంటామన్నారు.భారత జాతీయ మహిళా సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు ఈసం రమాదేవి మాట్లాడుతూ..ఇలా నమ్మించి మోసం చేసిన రాజబాబు అమ్మాయిని పెండ్లి చేసుకునేంత వరకుఇంటిముందే ధర్నా,దీక్షలు కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు యండీ.ఖయ్యూం,ఎన్.రా ంబాబు,యండీ.అత హర్,జీ.సుబ్బారావు, ఎమ్.నాగేశ్వరరావు,బత్తిని సత్యం,కె.హనుమం తు,పీ.పాపారావు,కె.సు .దాకర్,జీ.లక్ష్మయ్య, ఈ.చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

రేణుకా చౌదరి, ఎడవల్లి క్రిష్ణ ప్లెక్సీలకు పాలాభిషేకం



కొత్తగూడెం టౌన్, జనవరి 3, మనంన్యూస్:

చుంచుపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాలోత్ సునిత ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, కాగ్రెస్ నాయకులు ఎడవల్లి క్రిష్ణ ప్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దుంపల ఓం ప్రకాశ్ మాట్లాడుతూ రేణుకా చౌదరి ఎడవల్లి క్రిష్ణ కాంగ్రెస్ నాయకుల కోరిక మేరకు తన రాజ్యసభ నిధుల నుండి తెలంగాణ రాష్ట్రంలోని కొత్తగూడెం నియోజకవర్గంలో గల గ్రామాలకు సూమారు 90లక్షల రూపాయల విలువగల రోడ్లను మంజూరు చేసి పూర్తి చేయడం జరిగింది. తన నిధుల నుండి మరొక 50లక్షలు రోడ్లు, వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం మంజూరు చేసి సదరు గ్రామాల అభివృద్ధికి తోడ్పడం జరుగుతుందని తెలిపారు.

ఎడవల్లి క్రిష్ణ అధికారంలో లేనపట్టికి కొత్తగూడెం నియోజక వర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తూ నియోజక వర్గ అభివృద్ధి పాటుపడుతున్నారని తెలిపారు. రానున్న రోజులలో ఎడవల్లి క్రిష్ణ కృషితో మారుమూల గ్రామాలను అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిపేటందకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటేశ్ నాయక్, వీరాబాబు, మన్‌సింగ్ నాయక్, భాను, ప్రసాద్,రమేష్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

బాలయ్య యువసేన క్యాలెండర్ ఆవిష్కరించిన కోనేరు సత్యానారాయణ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కోనేరు సత్యనారాయణ

కొత్తగూడెం టౌన్, జనవరి 3, మనంన్యూస్:

బాలయ్య యువసేన ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ని తెలుగుదేశం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, బాలక్రిష్ణ అత్యంత సన్నిహితులు కోనేరు సత్యనారాయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ బాలక్రిష్ణ అభిమానులు సేవ కార్యక్రమంలో ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటారు, బాలక్రిష్ణ నటించే ప్రతి చిత్రంలో విభిన్నమైన పాత్రలతో అటు ప్రేక్షకులని ఇటు అభిమానులని ఎంతో ఉత్తేజ పరుస్తారు అన్నారు.

ఒక సినిమా హిరోగానే కాకుండా బసవతారకం కాన్సర్ ఆసుపత్రి ద్వారా ఎందరో ప్రాణాలు నిలబెట్టారు. 2018లో బాలక్రిష్ణ ఇంకా ఎన్నో చిత్రాలు విడుదల చేసి అభిమానులని ఉత్తేజ పర్చాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో కోనేరు అభిషేక్, రావి రాంబాబు, బాలయ్య యువసేన సభ్యులు పాటిబండ్ల అభివన్, నందమూరి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌కు 26 ఎకరాల స్థలాన్ని అప్పగిస్తే చాలా అన్యాయం జరుగుతుంది

కొత్తగూడెం టౌన్, జనవరి 3, మనంన్యూస్: కొత్తగూడెం నవభారత్ దగ్గర కాకతీయ యూనివర్సిటి కాలేజి ఆఫ్ ఇంజనిరింగ్ కెఎస్ఎం స్థలాన్ని 25 ఎకరాల స్థలాన్ని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ భవన సముదాయాన్ని ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ విద్యార్థి యువజన సంఘం, యూత్ కాంగ్రెస్, టి. జెఏసి యూత్ కన్వీనర్‌ల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్‌లో ప్రెస్‌మిట్ ఏర్పాటు చేసి భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆద్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్, నవతన్, వల్లాల భరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని టెక్నికల్ విద్యాహబ్‌గా ఏర్పాటు చేస్తామని కేసీఆర్ ఎన్నికల్లో మ్యానిఫోస్టోలో పోందు పర్చడం జరిగింది. కొత్తగూడెంలోని పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ కళాశాలను కెఎస్ఎం కళాశాలకు మార్చాడాన్ని అన్ని అనుమతులు వచ్చాయి. ఇప్పటి వరకు అక్కడ చాల స్థలం ఇంకా అవసరం ఉంది. మైనింగ్ యూనిర్సిటికి కోన్ని వందల ఎకరాలు అవసరం ఇప్పుడు కలెక్టరేట్‌కు 26 ఎకరాల స్థలాన్ని అప్పగిస్తే చాలా అన్యాయం జరుగుతుందని దీనిని వ్యతిరేకిస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివ శంకర్, నాయకత్వం వహించగా నాయకులు చిల్‌కిట్, ప్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభ, ఈవోకు సన్మానం

చుంచుపల్లి, జనవరి 3, మనంన్యూస్: బుధవారం చుంచుపల్లి గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ బాణోత్ లక్ష్మీ అధ్యక్షతన గ్రామ సభ జరిగినది. 29అంశములకు సంబంధించి నందు చదివి వినిపించారు. గ్రామపంచాయితీ పరిపాలనా వివరాలు ఆదాయ, వ్యయములు అభివృద్ధి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి చర్చించారు. గ్రామపంచాయితీ పరిపాలన, ప్రజలకు నిత్యం ఉత్తమ సేవలం దించటంతో పాటు సాహిత్య సేవలో రానిస్తూ, ఇటీవల ప్రపంచ తెలుగు మహాసభల్లో మొత్తం 700 మంది కవులకు అవకాశం రాగా అందులో ఈ జిల్లా నుండి చుంచుపల్లి ఈవోబూడిద అరుణ్ గౌడ్ ఎంపిక కాబడి మహాసభలో తన కవితను ప్రజెంట్ చేసి పలువరి ప్రముఖుల ప్రశంసలు పొంది రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సాహిత్య అకాడమి వారిఏ సన్మానంతో పాటు రూ.3వేల నగదు మెమోంటో అవార్డు పోందిన సందర్భంగా గ్రామాసభల్లో గ్రామపంచాయితీ సర్పంచ్ బాణోత్ లక్ష్మీ, ఉప సర్పంచ్ వాసిరెడ్డి మురళి, ఎంపిటిసి దుర్గారాశి, వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబర్లు, ప్రజలు స్థానికులు సన్మానించారు.చీఫ్ ఇంజనీర్ సమ్మయ్యను కలసి శాలువ, పూలమాలతో సత్కరించారు.

రజాక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ




కొత్తగూడెం టౌన్, జనవరి 3, మనంన్యూస్: స్థానిక పట్టణంలోని రామవరంలో ఇందిరా క్రాంతి కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయ కుడు ఎండి గౌస్ అధ్యక్షతన రజాక్ జన్మదిన వేడుకలు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా కాంగ్రెస్ నాయకుడు వనమా రాఘవేంధర్ రావు మాటాడుతూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ రజాక్ మరెన్నో జన్మదిన వేడుకలు మున్ముందు జరుపుకోవాలని ఆశిస్తు న్నామన్నారు. అనంతరం ఎంఏ రజాక్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయ కులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గిండ్ల పరజ్యోతి, కాసుల వెంకట్, అన్వర్ పాష, ఎంపిటిసి వాలి, బాలోజి నాయక్, బొందుగుల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

ఈ పాస్ ద్వారా రేషన్ ప్రారంభం

- తహసీల్దార్ తేళ్ళ శ్రీనివాసరావు

కారేపల్లి: ఈ పాస్ మిషన్ ద్వారా రేషన్ సరుకుల పంపిణీని బుధవారం కారేపల్లి 2 షాపు లో కారేపల్లి తహశీల్దార్ తేళ్ళ శ్రీనివాసరావు ప్రారంభించారు. రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా ప్రభుత్వం ఈపాస్ విధానం ద్వారా సరుకుల పంపిణీ ని చేపట్టింది. ఈ పాస్ మిషన్‌లో లబ్ధిదారుని రేషన్ నెంబర్ ఎంటర్ చేయటం, లబ్ధిదారుని బయోముద్రలను తీసుకోవటం ద్వారా ఎన్ని కేజీల బియ్యం ఇవ్వాలను మిషన్ చూపుతుంది. ఈ పాస్ మిషన్‌కు ఎలక్ట్రికల్ కాటాను వైర్‌లెస్ విధానంలో అనుసంధానం చేసి ఉంటుంది. ఎలక్ట్రికల్ కాటాలో తూచిన బియ్యం తూకం ను ఈ పాస్ మిషన్‌లో సూచిస్తుంది. కాటా ఎక్కువ తక్కువలు ఉన్నా ఈ పాస్ నుండి బిల్లు బయటకు రాదు. ఈ పాస్ ద్వారా ప్రజాపంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టవచ్చని తహశీల్దార్ పేర్కొన్నారు. మండలంలోని అందరు రేషన్‌డీలర్లు ఈ పాస్‌యంత్రం ద్వారానే సరుకుల పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఈ పాస్‌కు డీలర్, మరియు మరో సహాయకుడి బయోమెట్రిక్ ముద్రలు రిజిష్టర్ అయ్యాయని ఈ మిషన్లను రిజిస్టర్ అయిన వ్యక్తులు తప్ప మరోకరు అన్ చేయటం వీలుకాదన్నారు. ఈ పాస్ మిషన్ ద్వారా జిల్లా కేంద్రం నుండి పర్యవే క్షించవచ్చన్నారు. ఈ మిషన్ల ద్వారా రేషన్ డీలర్లకు రికార్డుల నిర్వాహన తగ్గిందన్నారు. ప్రస్తుతం ఈ పాస్ ద్వారా బియ్యం, కిరోసిన్ పంపిణీ జరుగుతుందన్నారు. మండలంలో 31 షాపులకు 14969 రేషన్ కార్డులు ఉన్నాయని వీటిలో 1006 ఎఎఫ్ఎస్‌సీ(అంత్యోదయ)కార్డులు ఉన్నాయని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్డులకు జనవరి మాసం బియ్యం కేటాయింపు 294200 కేజీలు, చక్కెర 1006 కేజీలు, కిరోసిన్ 14969 లీటర్లు ఇచ్చినట్లు తెలిపారు. చక్కెర కేవ లం ఎఎఫ్ఎస్‌సీ కార్డుదారులకు మాత్రమే ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. ఇప్పటి వరకు ప్రతి నెల సరాసరి 300 కేజీల మిగులు బియ్యం నిల్వలు డీలర్ల వద్ద ఉంటున్నాయన్నారు. పండగల సీజన్‌లో బియ్యం మిగులు తక్కువగా ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ ఎర్రయ్య, సివిల్ సప్లై ఆర్ఐ జయకృష్ణ, వీర్వో ఉప్పలయ్య రేషన్‌డీలర్ అసోసియేషన్ మండలగౌరవ అధ్యక్షులు దారావత్ భద్రునాయక్, అధ్యక్షకార్యదర్శి కె.సూర్యకుమార్, మతీన్ తదితరులు పాల్గొన్నారు.



ఈ పాస్ ద్వారా రేషన్ పంపిణీ ప్రారంభిస్తున్న తహసీల్దార్

కారేపల్లిలో టీమాస్ అధ్యయన యాత్ర



డ్వాక్ర మహిళల సమస్యలనుతెలుసుకుంటున్న టీమాస్ నేతలు

కారేపల్లి: టీమాస్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై నిర్వహిస్తున్న అధ్యయన యాత్ర బుధవారం కారేపల్లిలోని భరత్‌నగర్‌లో నిర్వహించారు. భరత్‌నగర్‌లోని స్వయం సహాయక సంఘాల మహిళల నుండి టీమాస్‌నాయకులు సమస్యలను తెలుసుకున్నారు. మహిళలు బ్యాంకులో దాచుకుంటున్న సొమ్ముకు తక్కువ వడ్డీ జమ చేస్తూ, లింకేజీరుణాలకు మాత్రం అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని మహిళలుటీ మాస్ నేతల దృష్టికి తీసుకవచ్చారు. పావలవడ్డీ జమ కావటం లేదని, అభయహస్తం పింఛన్లు రావటం లేదని, అభయహస్తంలో జమ చేసిన డబ్బుపై అధికారులు ఎలాంటి హామీ ఇవ్వటం లేదని మహిళలు వివరించారు. ప్రభుత్వం గ్రూపులో ప్రతి మహిళకు 10 లక్షల రుణం ఇస్తామని హామీ ఇచ్చిందని దానిని అమలు చేయాలని కోరారు. భరత్‌నగర్ వాసులకుస్మశాన వాటికి ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈసందర్భంగా టీమాస్ జిల్లా నాయకులు కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై టీమాస్ అధ్యయన యాత్ర జరుపుతుందన్నారు. ఈయాత్రలో కనుగొన్న సమస్యలపై అందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేసి సమస్యలను పరిష్కారం చూపటం జరుగుతుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో టీమాస్ నాయకులు తలారి దేవప్రకాశ్, ఎస్.నాగమణి, సోమందుల వెంకటేశ్వర్లు, అన్నవరపు కృష్ణ, బద్దె రాధమ్మ, ఎల్లంకి పాపమ్మ తదితరులుప్గొన్నారు.

టీమాస్ ఆధ్వర్యంలో సావిత్రి పూలే జయంతి



కారేపల్లి: టీమాస్ఆధ్వర్యంలో సావిత్రి పూలే జయంతిని బుధవారం కారేపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయం నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్బంగా టీమాస్ మండల నాయకులు కె.నరేంద్ర అధ్యక్షతన జరిగిన సభలో టీమాస్ జిల్లా నాయకులు కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళల అక్షరాస్యత కోసం ఉద్యమించిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సమాజ అభివృద్ధికి మహిళలు చదువుకోవాలని ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. మహిళోద్ధరణ, మూఢనమ్మకాలకు వ్య తిరే కంగా జ్యో తిరా వ్ పూలే, సా వి త్రబాయి పూలేలు విశేష్క షిచే శారన్నారు. సావి త్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినో త్సవ ం గా జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసం దర్భ ం గా విద్యార్థు లు అల పించిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈకా ర్యక్రమంలో విద్యాలయ ఎస్ఓ యూనీస్ సౌజన్య ఉపాధ్యాయులు విజయలక్ష్మి, యూనీస్, నూర్జ హాన్,సుమలత. కవిత,ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్ తదితరులు ప్గొన్నారు.

సామాజిక సమరత వేదిక అధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని కారేపల్లి బ స్టాండ్ సెంటర్‌లో నిర్వహించారు. సావిత్రి బా యి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ని వాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో ఆదెర్ల ఉపేందర్, వాంకుడోతు కిషన్, ప్రభాకర్, సారంగపాణి, రమేష్, విక్రమ్‌నాయక్, ఎల్.ప్రసాద్, వి.బాల తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందచేత



చెక్కులను అందచేస్తున్న పాయం

మణుగూరు, జనవరి 03, మనం న్యూస్ : మండలంలోని ఎమ్మేల్యే క్యాంపు కార్యాలయంలో అనారోగ్యంతో చికిత్స చేయించుకోని ముఖ్యమంత్రి సహయనిధికి దరఖాస్తు చేసుకున్న వారికి ఎమ్మేల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం చెక్కులను అందచేసారు. గుండాల మండలానికి చెందిన ఎస్ రమేష్‌కు 38 వేల రూపాయల చెక్కు, సీహెచ్ సమ్మయ్యకు 18 వేల రూపాయల చెక్కులను పాయం అందచేసారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ గుండాల మండలం అధ్యక్షులు షేక్‌ఖాదీర్ పాల్గోన్నారు.

దినఫలం (జనవరి 4)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

విందులు, వినోదాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఉద్యోగంలో జీతభత్యాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

వృషభం (కత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు మీద పడతాయి. ప్రమోషన్ ఊరిస్తుంది. కోర్టు కేసు వాయిదా పడుతుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

కొన్ని ముఖ్యమైన పనులు నెమ్మది మీద పూర్తవుతాయి. దూర ప్రాంతాల్లో ఉన్న సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో బదిలీకి అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు కానీ ఖర్చులు పెరుగుతాయి. బంధువులు ముఖం చాటేస్తారు. ఆరోగ్యం జాగ్రత్త. వహించాలి. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఆదాయం తగ్గే సూచనలున్నాయి. స్థాన చలనానికి అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమలకు మాత్రం ఇది సమయం కాదు. జీవిత భాగస్వామి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. ఉద్యోగంలో పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కోర్టు కేసులు మీకు అనుకూలంగా పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో వాదోపవాదాలకు దిగకండి. ప్రేమ వ్యవహారాలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

స్నేహితులు మిమ్మల్ని పొగిడి పని చేయించుకుంటారు. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆర్థికంగా సమయం అనుకూలంగానే ఉంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. ఇల్లు కొనాలనుకుంటారు.

వృశ్చికం (విశాఖ 4, అనురాధ, జ్యేష్ఠ)

బంధువుల రాకపోకలు ఎక్కువవుతాయి. శుభకార్యాల్లో పాల్గొంటారు. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం పెరిగే సూచనలున్నాయి. ఉద్యోగంలో మార్పునకు ప్రయత్నం చేస్తారు. సమీప బంధువుల మాటలు మిమ్మల్ని బాధిస్తాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ఠ 1, 2)

ఖర్చులు తగ్గించుకుని పొదుపు చేయడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగం మారడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ఖర్చులు పెరుగుతాయి. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి. దూర ప్రయాణాలకు సిద్ధమవుతారు. ప్రేమలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారులకు బాగుంది.

మంగపేట పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

- పీహెచ్ఎన్‌పై డీఎంహెచ్‌వో ఆగ్రహం
- ఒకరోజు వేతనం నిలుపుదల

ములకలపల్లి, జనవరి 3 మనం న్యూస్ : ములకలపల్లి మండల కేంద్రంలోని మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి దయానందస్వామి బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని రికార్డులతో పాటు స్టోర్‌రూం, కాన్పులు, డ్రగ్స్ తదితర గదులను పరిశీలించారు. రికార్డుల తనిఖీ సమయంలో ఆసుపత్రిలో పనిచేసే పబ్లిక్ హెల్త్‌నర్సు(పీహెచ్ఎన్) నిర్మల మాధారం హెల్త్ సబ్‌సెంటర్‌కు వెళుతున్నట్లు టూర్ రిజిస్టర్‌లో నమోదు చేసి విధులకు గైర్హాజరు అయినట్లు తెలియడంతో ఆయన రికార్డు పరిశీలించి ఆమెను తీవ్రంగా మందలించారు. అంతేకాకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఒకరోజు వేతనాన్ని నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఆయన సిబ్బందితో సమీక్ష నిర్వహించి ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రత్యేక శ్రద్ధవహిస్తుందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పోరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పిస్తుందని, వీటిని క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంచేలా వైద్యసేవలు అందించాలని సూచించారు. వైద్య సిబ్బంది విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీలో కేసీఆర్ కిట్ ప్రవేశపెట్టిన తర్వాత పీహెచ్‌సీలో 100వ మహిళగా కాన్పు జరిగిన బాలింతకు ఆయన చేతులమీదుగా కేసీఆర్ కిట్ అందజేశారు. ఆయన వెంట మాస్ మీడియా అధికారి చంద్రశేఖర్‌రావు, హెచ్ఈవో వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.



వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తున్న డీఎంహెచ్‌వో దయానందస్వామి

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి : ఎంఈవో




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈవో శ్రీరామమూర్తి

ములకలపల్లి, జనవరి 3 మనం న్యూస్ : మహిళలందరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని మండల విద్యాశాఖాధికారి శ్రీరామమూర్తి అన్నారు. భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకుని బుధవారం కస్తూర్బా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్, సత్యనారాయణ, పూసుగూడెం హెచ్ఎం రమ, అశోక్, శ్రీనివాస్, జాని, హనుమంతరావు, అమ్మాజీ, నాగమణి, సరళలు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో.....

ములకలపల్లిలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో బీఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షుడు గద్దల రవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సావిత్రిబాయి మహిళల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు నందిపాటి సాగర్, గంటి వెంకటేశ్వర్లు, శ్రీను,ముత్తయ్య, కమ్మగంటి జాని తదితరులు పాల్గొన్నారు.

ఎలందాసు మృతదేహానికి నివాళులు అర్పించిన సీపీఐ కార్యకర్తలు



మృతదేహానికి పూలమాల వేస్తున్న అయోధ్య

మణుగూరు, జనవరి 03, మనం న్యూస్ : స్వాతంత్ర సమరయోధుడు , సీపీఐ సీనియర్ కార్యకర్త శ్రీ కృష్ణాపురం గ్రామానికి చెందిన ఎలందాసు నరసింహం (99) మంగళవారం అకస్మికంగా మరణించారు. సీపీఐ రాష్ట్ర కార్య వర్గస భ్యులు బి.అయోధ్య , జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి బుధవారం ఎలందాసు మృతదేహానికి పూల మాల వేసి ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు బి.అయోధ్య మాట్లాడుతూ నరసింహం స్వాతంత్ర సమర యోధుడని, సీపీకి అంకితభావంతో పనిచేసే వాడని, నిజాం నిరంకుశత్వానికి , రజాకార్ల పెత్తం దార్లకు వ్యతిరేఖంగా పోరాడాడని అనేక ఉద్యమాల్లో ముందుండే వాడని , చురుకైన కార్యకర్త అని ఆయన మరణం తీరని లోటని ఆయన అన్నారు. వైస్ ఎంపీపీ ఎడారి రమేష్, సర్పంచ్ తాటి పూర్ణచందర్‌రావు, సీపీఐ బృందం జిల్లా సమితి సభ్యులు బీరం సుధాకర్‌రెడ్డి, అక్కి నర్సిం హరావు, కోఆప్షన్ ఎస్‌కె సర్వర్, పట్టణ సహాయ కార్యదర్శులు దుర్యాల సుధాకర్, ధశరథం, కెవి నారాయణ, మంగి వీరయ్య, హేమరాజు, అకిక గురవయ్య, రాములు ఎలందాసు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషిచేస్తున్న ఛైర్‌పర్సన్ నాగరాణి

మధిర, జనవరి 3, మనం న్యూస్ ః స్వచ్ఛ మధిర కోసం గత అయిదు రోజులుగా వార్డుల్లో పర్యటిస్తూ అక్కడి సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా మధిర నగర పంచాయితీ ఛైర్‌పర్సన్ మొండితోక నాగరాణి కృషి చేస్తున్నారు. స్వచ్‌సర్వేక్షణ్‌లో భాగంగా ఆమె ప్రతీ వార్డును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో పలు సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేపట్టారు. దీనిలో భాగంగా బుధవారం ఆమె 3, 9, 10, 11 వార్డుల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ప్రతీ ఒక్కరూ మధిర పట్టణాన్ని శుభ్రంగా ఉండేలా కృషి చేయాలని కోరారు. ప్రతీ ఒక్కరూ చెత్తను రోడ్డుపై వేయకుండా చూడాలని కోరారు. సిబ్బంది ఇంటింటి వస్తారని వారికి ఆ చెత్తను ఇవ్వాలని కోరారు. ఎక్కడైనా ఇబ్బందులు తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఆమె వెంట వార్డుల్లో పర్యటించిన వారిలో కమీషనర్ యం. దేవేందర్, కౌన్సిలర్లు పుచ్చకాయల వెంకటనారాయణ నంద్రు శారమ్మ, నాయకులు కర్నాటి సూర్య, నాయకులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, మొండితోక సుధాకర్, మల్లవరపు అప్పారావు, నంద్రు ఆనందరావు, మెప్మా టిఎంసి జి. సుజాత, నగర పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు ఎంపీడీవోగా బి.రవికుమార్



మణుగూరు రూరల్, జనవరి 03, మనం న్యూస్ : మణుగూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి.రవికుమార్ నియ మితులయ్యారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన విధుల్లో చేరారు. 2011 వ సంవత్సరంలో గ్రూప్1లో ఎంపికై మొదటిసారి ఎంపీడీఓగా మణుగూరుకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నియమితులయ్యారు.

మరుగుదొడ్ల బిల్లు చెల్లించాలని వినతి



కారేపల్లి: మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ టీడీపీ ఆధ్వర్యంలో ముత్యాలగూడెం గ్రామస్తులు బుధవారం ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. గతేడాది ప్రభుత్వం మరుగుదొడ్లు మంజూరు చేస్తే వాటిని నిర్మించుకున్న లబ్దిదారులకు నేటికి బిల్లులు అందలేదని లబ్దిదారులు ఎంపీడీవో ఎదుట వాపోయారు. ఆఫీస్‌ల చుట్టు తిరుగుతున్న ఫలితం రావటం లేదన్నారు. పాత బిల్లులే చెల్లించని అధికారులు మరుగుదొడ్లు కట్టుకోనివారు కట్టాలని బిల్లులు ఇస్తామని చెప్పుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరుగుదొడ్లునిర్మించిన వారికి బిల్లులు చెల్లించాలని వారు వినతిలో ఎంపీడీవో కోరారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎండీ.హనీఫ్, బత్తుల శ్రీనివాసరావు, మన్నేపల్లి వసంతరావు, ఎట్టి రాంబాబు, మద్దెల భద్రయ్య, గ్రామస్తులు భూలక్ష్మి, జోగ కృష్ణయ్య, కోటేశ్వరి, భారతి, కళావతి, సుభద్ర, లక్ష్మి, సుగుణ, ఎర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

మధిర మండల టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

మధిర, జనవరి 3, మనం న్యూస్ ః టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో నూతనంగా ముద్రించిన 2018 క్యాలెండర్లు, డైరీలు ఆ సంఘం మధిర మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎంపిడివో కార్యాలయం నందు ఎంపిడివో పి. ఆల్బర్ట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. విజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టిపిటిఎఫ్ కృషి అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న సర్వీసు నిబంధనల సమస్యలను పరిష్కారించి ఉపాధ్యాయుల పదోన్నతులు, బదీలు చేపట్టాలన్నారు. అదే విధంగా సిపిఎస్ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా నాయకులు పివిఆర్‌కె ప్రసాదరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు యం. నాగేశ్వరరావు, షేక్ నాగులమీరా, కృష్ణయ్య, డాన్‌బాస్కో, సంగమేశ్వరరావు, జానిమియా, చిన సత్యానా రాయణ, శ్రీమన్నారాయణ, రామారావు, చంద్రశేఖర్, రాంబాబు, రవి, నరసింహారావు, మరియు టివిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కారేపల్లి: రేషన్‌డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ బుధవారం తహశీల్దార్‌కు రేషన్ డీలర్లు వినతిపత్రం అందజేశారు. పేదలకు చౌకదుకాణాల ద్వారా వస్తువులను సరఫరా చేస్తున్న డీలర్లకు ప్రభుత్వం అరకొర కమీషన్ మాత్రమే ఇస్తుందని దీని ద్వారాకుటుంబం గడవటం కష్టంగా ఉందని వినతిలో తెలిపారు. రేషన్ షాపుల ద్వారా సరుకుల సరఫరా తగ్గిపోవటంతో వచ్చే కమీషన్ జివనానికి సరిపోవటం లేదన్నారు. ప్రభుత్వం రేషన్ సరుకులను ఈ పాస్ ద్వారా సరఫరా చేయాలని చెప్పటం డీలర్లపై మరింత వత్తిడి పని భారం పెరిగిందన్నారు. డీలర్లను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రేషన్‌డీలర్ల అసోసియేషన్ నాయకులు దారావత్ భద్రునాయక్, కేలోత్ సూర్యకుమార్, ఎస్‌కె.మతీన్, గుగులోతు శ్రీను, వై.నాగేశ్వరరావు, దారావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మణుగూరు, జనవరి 03, మనం న్యూస్ : నేడు తెలంగాణ కుమ్మరి సంఘం బందుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తూ పద్మశ్రీ అవార్డు గ్రహిత వనజీవి దరిపల్లి రామయ్య గారిచే నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించనున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ మేరకు స్థానిక ప్రెస్‌క్లబ్ నందు కరపత్రాలను విడుదల చేసారు. స్థానిక సుందరయ్యనగర్‌లోని రామకృష్ణ విద్యాలయ ప్రాంగణంలో మధ్యాహ్నం 2.30ని. లకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలియచేసారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్య అతిధిలుగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విశిష్ట అతిధులుగా తహసిల్దార్ నాగప్రసాద్, మున్సిపల్ కమీషనర్ ఎన్.నర్సింహారావు, మణుగూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూజారి చంద్రశేఖర్, కుమ్మరిసంఘం మండల అధ్యక్షులు తిగుళ్ల శ్రీను పాల్గొనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి కుమ్మరులందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిగుళ్ల శ్రీను, పి.శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వర్లు ఎన్.భిక్షపతి, సీహెచ్ ఉపేందర్, జీ.బాలకృష్ణ, పాల్గొన్నారు.

చింతకానిలో మద్యం మాఫియా

- గ్రామాల్లో జడలు విప్పుతున్న బెల్ట్‌షాపులు
- ఆటోల్లో మద్యం తరలింపు
- అధికారుల అండదండలు పుష్కలం



ఆటోలో మద్యం తరలిస్తున్న దృశ్యం

చింతకాని జనవరి 3, మనం న్యూస్ : మండలంలో మద్యం మాఫియా పడగలు విప్పుతోంది. మద్యం టెండర్లు వేసేటప్పుడు చాలా మంది మద్యం కాంట్రాక్టర్లు డిపాజిట్ చేసిన సొమ్ము రాబట్టుకునేందుకు డ్రా తీసేటప్పుడు షాపు దకకని వారు అధిక ధరలతో షాపుకో 60 లక్షల నుండి 70 లక్షల వరకు చింతకాని, నాగులవంచ కలిపి రెండు షాపులు ఏర్పాటు చేసుకుని ఈ మధ్యం మాఫియా జోరుగా నడుపుతున్నారు. ఇంత జరుగుతున్నా గాని అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. వీరి వ్యాపారం మూడు పువ్వులు,ఆరు కాయలుగా ఉంది. మండలంలో కూరగాయలు, పండ్లు అమ్మినట్లుగా మండలంలో ఆటోలో మద్యం అమ్మకాలు సాగిస్తునానరు. గ్రామాల్లో బెల్ట్‌సాపులు పెట్టకూడదనే నిబందనలు ఉన్నాయాజమానులు మాత్రం పట్టించుకోవడం లేదు. బెల్ట్‌షాపుల వ్యాపారుల నుండి ఐదు వేల నుండి పది వేల వరకు డిపాజిట్ చేయించుకుంటున్నారు. గ్రామాల్లో ఆటోలో తరలిస్తున్నారు. ఒక్కొ క్క గ్రామంలో 10 నుండి 20 వరకు బెల్ట్‌షాపులు ఉన్నాయి. సాయంత్రం 6 గంటలకే బార్ షాపు యజమానులు మూసి వేస్తున్నారు. బెల్ట్ షాపులకు తెరతీస్తున్నారు. ఇదంతా పట్టించుకోకుండా ఉండేందుకు అధికారులకు మామూళ్లు ముట్టచెబుతున్నట్లు తెలుస్తోంది. సమాజంలో జరిగే అక్రమాలను వెలికితీసే పాత్రికేయులే బార్ షాపు ల యజమానులకు అడ్డంగా ఉంటే మ రి మనం ఎవరికి చెప్పుకోవాలని ప్రజ లంటు న్నారు. చి ంత కాని, నాగులవ ంచ గ్రా మాల్లో షాపులపై నిఘా పెట్టాలని, మద్యం మాఫియా ఆగడాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

28న పల్స్‌పోలియో

- జిల్లా వ్యాప్తంగా 1000కేంద్రాలు
- జిల్లా ఈమ్యూనైజేషన్ అధికారి జి.అలివేలు



మాట్లాడుతున్న జిల్లా ఇమ్యూనైజేసన్ అధికారి అలివేలు

కామేపల్లి జనవరి03,మనం న్యూస్ : పోలీయో రహిత సమాజానికి అందరు సహకరించాలని జిల్లా ఈమ్యూనైజేషన్ అధికారి జి.అలివేలు తెలిపారు. బుధవారం కామేపల్లి ప్రభుత్వ వైద్యశాలను ఆమె సందర్శించారు. ప్రతి బుధవారం చిన్నారులకు అందించే వ్యాక్సిన్‌ను ఆమె పరిశీలించారు.రికార్డులను,రిజిష్ట్రర్లను తనిఖీ చేసి సిబ్బంది పనితీరును వైద్యాధికారులు ఎ.జితేందర్‌నాయక్,కె.సీతల్ చంద్రాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 28నుండి మూడు రోజుల పాటు పల్స్ పోలీయో కార్యక్రమం కోనసాగుతుందని తెలిపారు.జిల్లాలో 1000సెంటర్లు,4వేల మంది సిబ్బంది,1,47,519మంది చిన్నారులకు పోలీయో చుక్కలు వేయడమే లక్ష్యమని తెలిపారు. రెండవ విడత మార్చి 11,12,13తేదీలలో కోనసాగుతుందని వెల్లడించారు.ఒక పోలీయో చుక్క వేయించడం ద్వారా జీవితాంతం ఆరోగ్యవంతంగా ఉంటారని పేర్కోన్నారు.తల్లిదండ్రులు విధిగా తమ పిల్లలకు పోలీయో చుక్కలు వేయించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించి శ్రద్ధ పోలీయో చుక్కలు వేయించడం ద్వారా పోలీయో రహిత సమాజ స్థాపన సాధ్యమవుతుందన్నారు.పిల్లలు పుట్టిన వెంటనే వారికి వ్యాధి నిరోధక టీకాలు,పోలీయో చుక్కలను సరైన సమయంలో వేయాలని సూచించారు.అలా చేయకపోవడం వల్లన పిల్లలకు పోలీయో వచ్చే అవకాశం ఉందన్నారు.5ఏళ్ల లోపు పిల్లలందరికి పోలీయో చుక్కలు వేయించి భవిష్యత్‌లో వారికి అంగవైకల్యం రాకుండా చూడాలని ఆమె పేర్కోన్నారు.చక్కని జీవితానికి చుక్కల మందని తెలిపారు.పల్స్ పోలీయో విజయవంతం అందరి భాద్యత అని గుర్తు చేశారు. పల్స్ పోలీయో నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె తెలిపారు.ప్రజల మెరుగైన వైద్య సేవలు అందించి ఆదుకోవడమే లక్ష్యమన్నారు.ప్రజలు ప్రభుత్వ వైద్యసేవలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో ఎన్.జ్యోతిసుగుణశ్రీ,హెచ్ఇవో బి.దూప్‌సింగ్,హెచ్‌వి టి.భద్రమ్మ,యుడిసి సీతరాములు, వైద్య సిబ్బంది ఎస్.రమాదేవి, అనురాధ, ఉష, ధనలక్ష్మీ, ఉమామహేశ్వరావు, కుంకుమ, నాగేశ్వరావు, జి.తిరుమలయ్య తదితరులు పాల్గోన్నారు.



సావిత్రి బాయి చిత్రపటానికి పూలు సమర్పిస్తున్న మండల నాయకురాలు శీలం ఫకీరమ్మ

టీ మాస్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి

తల్లాడ జనవరి 03 మనం న్యూస్: మండల పరిధిలోని స్థానిక బాల భారతి విద్యాలయంలో సావిత్రి బాయి పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల నాయకురాలు శీలం ఫకీరమ్మ మాట్లాడుతూ సావిత్రి బాయి మహిళలకోసం వారి చదువు కోసం వారి అభివృద్ది కోసం కృషి చేశారన్నారు.మన భారతదేశంలోని మొట్ట మెదటి మహిళ ఉపాధ్యాయురాలుగా,బ్రిటీష్ వారిచే గుర్తించబడినదన్నారు. జనవరి 3వ తేదీని భారత మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని తహశీల్దార్ జి శిరీషకు టి మాస్ మండల కమిటీ వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి నాగమణి,సత్తెనపల్లి నరేష్,తమ్మిశెట్టి శ్రీను,కోటగిరి రాధ, కోటగిరి ప్రవీణ్,గౌసియా తదితరులు పాల్గోన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ఏరియా ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప బృంధం

- జాతీయస్దాయిలో మొదటి స్థానానికి కృషి చేసిన సిబ్బంది
- చరిత్ర పుటల్లో స్థానం దక్కుతుందని ఆశాభావం



ఆసుపత్రిని సంధర్శిస్తున్న దృశ్యం

భద్రాచలం, జనవరి 3, మనం న్యూస్: కాయకల్ప విభాగంలో జాతీయ స్థాయి గుర్తింపు పొందేందుకు భద్రాచలం ఏరియా ఆసుపత్రి విశేష కృషి చేసింది. బుధవారం జాతీయ కాయకల్ప బృంధం భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సందర్శించింది. నలుగురు అధికారులతో కలిగిన కాయకల్ప బృంధం ఏరియా ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని క్షుణంగా పరిశీలించింది. ఆసుపత్రిలో రోగులకు ఏవిధంగా చికిత్సనందిస్తున్నారనే కోణంలో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మొదటిగా ఆసుపత్రిలోని ఆపరేషన్ దియాటర్‌లో శచికిత్సను ఏవిధంగా చేస్తున్నారు, తీసుకుంటున్న జాగ్రత్తలపె, వైద్యులను, సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. అనంతరం ఓపి విభాగంలో రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నారా అనే కోణంలో రోగులను అడిగితెలుసుకున్నారు. అనంతరం అత్యావసర విభాగంలో ఉన్న రోగులను వారికి అందుతున్న సేవల పనితీరుపై వైద్యులతో చర్చించారు . ఐసియు విభాగంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అనే అంశంపై నర్సులతో చర్చించారు. ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని క్షుణంగా పరిశీలించిన బృంధం సానిటేషన్, డైట్, మాతాశిశు సంరక్షణ విభాగాలపై ఎక్కువ ఆశక్తి కనబరిచారు. గతంలో భద్రాచలం 100పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఏరియా ఆసుపత్రిగా మొదటి బహుమతిని కైవసం చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం తరుపునుండి 100పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కాయకల్ప విభాగాలలో భద్రాచలం విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర ప్రభుత్వం నుంచి 20లక్షల నగదు బహుమతితో పాటు ఉత్తమ ఏరియా ఆసుపత్రి అవార్డును దక్కించుకుంది. కాయాకల్ప విబాగంలో ప్రభుత్వం ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, శానిటేషన్, పేషేంట్ కేర్, డైట్ తదితర విబాగాలలో అందుతున్న సేవలపై, ప్రదమ, ద్వితీయా బహుమతులను అందించింది గత సంవత్సరం తెలంగాణా రాష్ట్రంలో ఉన్న 32 ఏరియా ఆసుపత్రులలో భద్రాచలం ఏరియా ఆసుపత్రి ప్రదమ బహుమతి దక్కింది. అందుకుగాను ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎంవి కోటి రెడ్డి కేంద్ర ప్రభుత్వం నుండి 20లక్షల నగదుతో పాటు, ఉత్తమ సూపరింటెండెంట్‌గా జ్ఞాపికతో ప్రభుత్వం సత్కరించింది. ఈ ఏడాది రాష్ట్ర స్థాయి గుర్తింపు కాకుండా జాతీయ స్థాయిలో ఏరియా ఆసుపత్రిగా చోటు దక్కించుకునేందుకు కృషి చేస్తుంది. గతంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఉత్తమ అవార్డులు, నగదు పురస్కారాలు వరుసగా దక్కించుకోవటం ఆసుపత్రి బృందానికి అలవాటైంది. తన మన బేదం లేకుండా వైద్యులు,సిబ్బంది తమ విదులు నిర్వహిస్తు వచ్చే రోగులకు సేవలు చేస్తు వారి మన్ననలను పొందుతున్నారు. ఆసుపత్రిలోని శానిటేషన్, ఆపరేషన్ దియేటర్, క్యాజువాలిటి, మాత శిశు సంరక్షణ తదితర అత్యావసర విభాగాలను రోగి పట్ల ఏవిదంగా నడుచుకోవాలి వారికి ఏవిదమైన చికిత్స అందించాలి అన కోణంలో కాయకల్ప బృందం పరీక్షించనుంది. అంతే కాకుండా పరిశుభ్రత, వ్యర్ధ పదార్ధాలను ఏవిదం గా నిల్వచేయాలి అనే కోణంలో బృందం పరీశీలించింది వైద్యులు, సిబ్బంది చికిత్సలోనే కాకుండా వైద్యంపై ఎంతవరకు వారిలో పరిజ్ఞానం ఇమిడి ఉందని వైద్యులను, సిబ్బందిని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలంటే రోగులకు వెన్నులో వణుకు పుట్టేది. నేను రాను బిడ్డ సర్కారు దవాఖానాకి అన్న నానుడి నేనుపోతాబిడ్డా సర్కారు దవాఖానాకి అన్న విదంగా తెలంగాణా ఆసుపత్రులు రూపుదిద్దుకున్నాయి. తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పదవి బాద్యతలు చేపట్టిన నాటి నుండి వైద్యంపై ప్రత్యేక శ్రద్ద చూపించారు. తద్వారా రాష్ట్రంలో ఉన్న 100పడకల ఆసుపత్రులు కాస్త కార్పోరేట్ ఆసుపత్రులుగా మారాయి. కోట్ల రూపాయిలు వెచ్చించి ప్రభుత్వం ఆసుపత్రులు నిర్మిస్తుంటే కొంతమంది వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్య వైకరితో ఆసుపత్రిలో రోగులకు అందవల్సిన వైద్యం అందకుండా పోతుంది వీటన్నింటికి భిన్నంగా రోగుల సేవే తమ ప్రదాన లక్ష్యంగా డాక్టర్ ఎంవి కోటిరెడ్డి ఎంచుకున్నారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన ఆసుపత్రిలోని ప్రతి విబాగాన్ని జల్లెడ పట్టారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే దృక్పధంతో ముందుకు సాగుతున్నారు. దాని ఫలితమే రాష్ట్రంలో అట్టడుగు స్థాయిలో ఉన్న ఏరియా ఆసుపత్రి పేరు కీర్తి ప్రతిష్టలు ఒక్కసారిగా రాష్ట్ర స్థాయిలో మారుమోగింది ఆనాటి నుండి మండల, జిల్లా స్థాయే కాకుండా చుట్టు ప్రక్క రాష్ట్రల సరిహద్దుల్లో ఉన్న రోగులు కూడ భద్రాచలం ఏరియా ఆసుపత్రి కి వచ్చి మెరెగైన వైద్య సేవలు పొందుతున్నారంటే ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అంకితభావాన్ని అర్ధంచేసుకోవచ్చు . నిరంతర కృషి, మెరుగైన వైద్యం, సిబ్బంది పనితీరు, లంచగొండితనానికి తావు ఇవ్వకుండా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల తీసుకుంటున్న శ్రద్ద, మెరుగైన వైద్యం తోడవ్వడంతో, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అవార్డుల పంట దక్కింది. రాష్ట్రంలో ఉత్తమ ఏరియా ఆసుపత్రిగా 2 సార్లు అవార్డును ఉత్తమ సూపరింటెండెంట్‌గా అవార్డు దక్కించుకుని రాష్ట్ర చరిత్రలో నెంబర్ 1 ఆసుపత్రిగా ప్రసిద్దికెక్కింది. డా.ఎంవి కోటిరెడ్డి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ...గత సంవత్సరం భద్రాచలం ఏరియా ఆసుపత్రి రాష్ట్రస్థాయి కాయకల్ప విభాగంలో మొదటి స్థానాన్ని దక్కించుకుని 20 లక్షల నగదు పురస్కారాన్ని, అవార్డును అందుకున్నామన్నారు. అదే దృడ సంకల్పంతో ఈ ఏడాది కూడ తమ ఆసుపత్రికే జాతీయ స్థాయిలో మొదటి స్థానం దక్కించుకునేందుకు కృషి చేసామన్నారు. వైద్యులు, సిబ్బంది ఎనలేని కృషితో గత సంవత్సరం అవార్డును దక్కించుకొగలిగామని అదే పని తీరుతో ఈ ఏడాది జాతీయ స్థాయిలో గుర్తింపు సాదిస్తామని ఆయన ధీమావ్యక్తం చేసారు.







సమ్మక్క - సారలమ్మ గద్దెలు ప్రతిష్ట



గద్దెలను ప్రతిష్ట చేస్తున్న దృశ్యం



గ్రామస్థులతో తరలివస్తున్న దృశ్యం

టేకులపల్లి, జనవరి03, మనంన్యూస్; టేకులపల్లి మండలంలోని బోడు గ్రామంలో బుధవారం గిరిజనులు సమ్మక్క సారలమ్మ ల గద్దెలను ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు తమ ఆరాధ్యదైవమైన దేవటలను ప్రతిష్ట చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. కుల ఆరాధ్యం పూజార్లు ప్రతిష్ట నిర్వహించి అనంతరం అధిక సంఖ్యలో భక్తులు పాల్గోని తీర్ధప్రసాదాలను స్వీకరించారు. ఈ ప్రతిష్ట కార్యలయంలో పూజార్లు, ఆలయకమిటి సభ్యులు, బోడు గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

మున్నూరు కాపు ఆధ్వర్యంలో క్యాలండర్ ఆవిష్కరణ



సమావేశథంలో మాట్లాడుతున్న సీఐ. ఎం అబ్బయ్య

అశ్వారావుపేట టౌన్, జనవరి3 (మనంన్యూస్)పట్టణంలో ఉన్న జంగారెడ్డిగూడెం లో గల కుడుములరంగారావు పంక్షన్‌హాల్‌లో బుదవారం మున్నూరుకాపు సంఘం ఆద్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈకార్యక్రమానికి అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.అబ్బయ్య ముఖ్యఅథిదిగా హాజరయ్యారు. అశ్వారావుపేట ఎస్సైగా పనిచేసిన ఇటివల ప్రైషన్‌లో సీఐ గా భాధ్యతలు చేపట్టారు. ఈసంధర్భంగా ఆ సంఘం ఆద్వర్యంలో శాలువాకప్పి సన్మానం చేశారు. పూల భోక్యాలతో సత్కరించారు. ఈసంధర్భంగా సీఐ ఎం అబ్బయ్య మాట్లాడుతూ..కాపు లంతా ఐక్యంగా ఉండాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు మంచి పనులు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు ప్రకాష్, నిర్మల పుల్లారావు, కట్టా రాధ తదితరులు పాల్గొన్నారు.

10
మనం మార్గం
గురువారం
4 | జనవరి
2018
www.manamnews.com

1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
హిస్టరీ

1. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీ తోపాటు పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి?
 1) వావిలాల గోపాలకృష్ణయ్య
 2) తెన్నేటి విశ్వనాథం
 3) అయ్యదేవర కాళేశ్వరరావు
 4) ఎర్నేని సుబ్రమణ్యం
2. కిందివాటిలో మార్కోపోలో రాసిన గ్రంథం?
 1) ఏనల్స్ హిస్టరీ ఆఫ్ రాజస్థాన్
 2) గైడ్ టు జాగ్రఫీ
 3) ది ట్రావెల్స్ 4) నేచురల్ హిస్టరీ
3. ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్‌ను సర్ విలియం జోన్స్ ఎప్పుడు స్థాపించాడు?
 1) 1784 2) 1786
 3) 1788 4) 1792
4. ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు అప్పగించిన హైదరాబాద్ నిజాం ఎవరు?
 1) నిజాం అలీఖాన్ 2) సికిందర్‌ఝా
 3) మీర్ మహబూబ్ అలీఖాన్
 4) మీర్ ఉస్మాన్ అలీఖాన్
5. కిందివాటిలో సరైన జత ఏది?
 1) కాకినాడ బాంబు కేసు - ప్రతివాది వెంకట భయంకరాచారి
 2) సీతానగర ఆశ్రమం - తూర్పుగోదావరి
 3) చిదంబరం పిళ్లై - తిరునల్వేలి కేసు
 4) పైవన్నీ సరైనవే
6. పుదుచ్చేరి ప్రాచీన నామం?
 1) దేశీయకొండ పట్టణం
 2) వాలికొండాపురం
 3) బేతవోలు 4) రేవతీ ద్వీపం
7. ఎవరిని వివాహమాడడంతో ఇంగ్లండ్ రాజు రెండో చార్లెస్‌కు పోర్చుగీసువారు ముంబైను కట్నంగా ఇచ్చారు?
 1) కేథరిన్ 2) మేరీ
 3) ఇసబెల్లా 4) విక్టోరియా
8. పోర్చుగీసువారు గోవాను శ్రీకృష్ణదేవ రాయల సహాయంతో ఏ సంవత్సరంలో ఆక్రమించార?
 1) 1509 2) 1510
 3) 1515 4) 1527
9. గోండుల్లో నరబలిని నిషేధించిన భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?
 1) లార్డ్ హెన్నీ హార్డింజ్
 2) చార్లెస్ మెట్‌కాఫ్
 3) లార్డ్ విలియం బెంటింక్
 4) లార్డ్ ఎల్లెన్‌బరో
10. భారత్‌లోనే తొలి మహిళా విశ్వవిద్యాలయాన్ని డి.కె.కార్వే ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
 1) 1914 2) 1916
 3) 1918 4) 1920
11. మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ప్రారంభించినవారెవరు?
 1) రెండో చార్లెస్ 2) రెండో జేమ్స్
 3) ఐదో కింగ్ జార్జి 4) మొదటి చార్లెస్
12. పీష్వా పదవిని లార్డ్ హేస్టింగ్స్ ఏ సంవత్సరంలో రద్దు చేశారు?
 1) 1806 2) 1816
 3) 1818 4) 1822
13. ఆంధ్రలో ఉప్పుసత్యాగ్రహంలో అరెస్టయిన తొలి మహిళ ఎవరు?
 1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
 2) మాగంటి అన్నపూర్ణమ్మ
 3) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
 4) యామినీ పూర్ణతిలకం
14. కిందివారిలో బొబ్బిలి యుద్ధంతో సంబంధం లేనివారు?
 1) తాండ్ర పాపారాయుడు
 2) విజయరామరాజు
 3) బుస్సీ 4) రాబర్ట్ క్లైవ్
15. జైలులో ఉండి ఐఎన్‌సీ అధ్యక్షుడిగా ఎన్నికైనవారెవరు?
 1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
 2) ఎ.సి.మజుందార్
 3) మోతీలాల్ నెహ్రూ
 4) చిత్తరంజన్‌దాస్
16. బాలశాస్త్రి జంబేకర్ స్థాపించిన పత్రిక ఏది?
 1) వృత్తాంతిని 2) దిగ్దర్శన్
 3) సోంప్రకాశ్ 4) వేద ప్రకాశ్
17. ఆచార్య వినోబాభావే భూదానోద్యమాన్ని పోచంపల్లిలో ఏ తేదీన నిర్వహించారు?
 1) 1950 ఏప్రిల్ 18
 2) 1951 మే 16
 3) 1950 మే 16
 4) 1951 ఏప్రిల్ 18
18. గాంధీ - ఇర్విన్ ఒప్పందం (1931 మార్చి5) ఎక్కడ జరిగింది?
 1) వారణాసి 2) పూణె
 3) వార్ధా 4) ఢిల్లీ
19. రాజసౌధముల నగరం అని దేన్ని పిలిచేవారు?
 1) ఉదయ్‌పూర్ 2) బొంబాయి
 3) జైపూర్ 4) కలకత్తా
20. హైదరాబాద్‌లో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి ఎవరు?
 1) మెహదీ నవాజ్‌జంగ్
 2) వినాయకరావు కొరాట్కర్
 3) దిగంబరరావు బిందూ
 4) జి.ఎస్.మేల్కోటి
21. 1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?
 1) హైదరాలీ 2) టిప్పుసుల్తాన్
 3) నిజాం ఆలీఖాన్ 4) సలాబత్ జంగ్
22. వందేమాతరం ఉద్యమం సమయంలో 1907లో మద్రాస్ కేంద్రంగా ప్రారంభమైన బ్యాంక్ ఏది?
 1) యూకో బ్యాంక్ 2) ఆంధ్రా బ్యాంక్
 3) ఇండియన్ బ్యాంక్
 4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
23. సర్ థామస్ మన్రో ఎక్కడ మరణించాడు?
 1) ఆదోని 2) ముండ్లపాడు
 3) లక్కిరెడ్డిపల్లి 4) పత్తికొండ
24. స్వరాజ్ అనే మాటను ఏ ఐఎన్‌సీలో మొదటగా ఉపయోగించారు?
 1) 1906 2) 1908
 3) 1909 4) 1910
25. యంగ్ బెంగాల్ ఉద్యమం ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
 1) 1824 2) 1826
 3) 1828 4) 1832
26. కిందివారిలో మహర్షి అనేది ఎవరి బిరుదు?
 1) మోతీలాల్ నెహ్రూ
 2) బులుసు సాంబమూర్తి
 3) సి.రాజగోపాలాచారి 4) సి.ఆర్.దాస్
27. బెంగాల్ టైగర్ అని ఎవరిని పిలిచేవారు?
 1) రాబర్ట్ క్లైవ్ 2) లార్డ్ కారన్‌వాలీస్
 3) లార్డ్ జార్జ్ బార్లో 4) లార్డ్ వెల్లస్లీ
28. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరిస్తూ చేసిన చట్టం ఏది?
 1) 1813 చార్టర్ చట్టం
 2) 1833 చార్టర్ చట్టం
 3) 1781 జుడికేచర్ చట్టం
 4) 1793 చార్టర్ చట్టం
29. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కర్సన్‌దాస్ ముల్జీ ఏ రాష్ట్రంలో పోరాటం చేశారు?
 1) ఒడిశా 2) గుజరాత్
 3) మహారాష్ట్ర 4) బెంగాల్
30. తీర్థయాత్రలపై పన్ను రద్దు చేసిన గవర్నర్ ఎవరు?
 1) మెట్కాఫ్ 2) ఆక్లాండ్
 3) ఎలెన్‌బరో 4) డల్హౌసీ
31. భారతదేశంలో విప్లవాల కేంద్రం అని పిలిచే ప్రాంతం ఏది?
 1) దండి 2) చంపారన్
 3) మీరట్ 4) కాన్పూర్
32. షాబందర్ అధికారి విధి?
 1) అంత:పుర విషయాలు
 2) విద్యా విషయాలు
 3) ఓడరేవు విషయాలు
 4) యుద్ధ విమానాలు
33. ఫ్రెంచ్‌వారు భారతదేశాన్ని ఏ సంవత్సరంలో వదిలివెళ్లిపోయారు?
 1) 1954 2) 1959
 3) 1961 4) 1962
34. శిశిరకుమార్ ఘోష్ అమృత్ బజార్ పత్రికను ఎక్కడి నుంచి ప్రచురించారు?
 1) కలకత్తా 2) మద్రాస్
 3) బొంబాయి 4) కాన్పూర్
35. యుద్ధాల్లో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన బ్రిటిష్ సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధి?
 1) వెల్లస్లీ నిధి 2) బెంటింక్ నిధి
 3) మెట్కాఫ్ నిధి 4) క్లైవ్ నిధి
36. పూనా ఒప్పందం అంటే?
 1) షెడ్యూల్ కులాలవారి నియోజకవర్గాల్లో మార్పులు చేయకపోవడం
 2) షెడ్యూల్ కులాలవారి నియోజకవర్గాలను జనరల్‌గా మార్పు చేయడం
 3) జనరల్ నియోజకవర్గాల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాలవారికి కేటాయింపు
 4) షెడ్యూల్ కులాలవారికి కేటాయించిన నియోజకవర్గాలను పూర్తిగా రద్దు చేయడం
37. కిందివాటిలో సరైన జత ఏది?
 1) యానాం - ఫ్రెంచ్
 2) గోవా - పోర్చుగీసు
 3) పులికాట్ - డచ్చి
 4) పైవన్నీ సరైనవే
38. స్వతంత్ర భారతదేశ తొలి గవర్నర్ జనరల్ ఎవరు?
 1) సి.రాజగోపాలాచారి
 2) లార్డ్ మౌంట్‌బాటన్
 3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
 4) కె.ఎం.ఫణిక్కర్
39. వాస్కోడిగామాకు సమకాలీనుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
 1) ఖిజిర్‌ఖాన్ 2) ముబారక్‌షా
 3) సికిందర్‌లోడి 4) ఇబ్రహీంలోడి
40. దాదాబాయ్ నౌరోజీ ఇంగ్లండ్‌లో స్థాపించిన సంస్థ ఏది?
 1) ది లండన్ ఇండియన్ సొసైటీ
 2) ఇండియన్ అసోసియేషన్
 3) ఇండియన్ పేట్రియాట్స్ సొసైటీ
 4) లండన్ పార్సీ సొసైటీ
41. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజ ప్రతినిధురాలిగా ఏ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు?
 1) 1905 2) 1907
 3) 1910 4) 1912
42. పాలేరు అనే నాటకం రాసిందెవరు?
 1) ఎండ్లూరి సుధాకర్
 2) కత్తి పద్మారావు
 3) బొజ్జా తారకం 4) బోయి భీమన్న
43. ఉప్పు తయారీ, అమ్మకాలపై గుత్తాధిపత్యం పొందిన తొలి విదేశీయులు ఎవరు?
 1) పోర్చుగీసువారు 2) డచ్చివారు
 3) బ్రిటిషర్లు 4) ఫ్రెంచ్‌వారు
44. కిందివాటిలో సరికాని జత ఏది?
 1) ప్రపుల్ల చంద్రరాయ్ - బెంగాల్ కెమికల్ ఫ్యాక్టరీ
 2) కామన్‌వీల్ పత్రిక - అనిబిసెంట్
 3) ప్రాచ్య కళల అధ్యయన కేంద్రం - అవనీంద్రనాథ్ ఠాగూర్
 4) రిప్పన్ కళాశాల సాపన - డబ్ల్యూసీ బెనర్జీ
45. పోర్చుగీసువారితోపాటు క్రైస్తవ మత ప్రచారం కోసం భారత్ వచ్చిన వారెవరు?
 1) హ్యూజినాట్స్ 2) ప్యూరిటర్లు
 3) టాబరెట్లు 4) జెస్యూట్లు
46. మైకేల్ మదుసూధన్ దత్ ఏ భాషలో కవిత్వాన్ని వెలువరించారు?
 1) కన్నడం 2) బెంగాలీ
 3) పంజాబీ 4) ఒరియా
47. ఇంగ్లిష్‌వారిపై జిజియా పన్ను విధించిన మొగల్ రాజెవరు?
 1) మొదటి షా ఆలం
 2) బహదూర్‌షా జాఫర్
 3) ఔరంగజేబు 4) షాజహాన్
48. అమర్ సోనార్ బంగ్లా గీతాన్ని రాసినవారెవరు?
 1) మైకేల్ మదుసూదన్ దత్
 2) ముల్కరాజ్ ఆనంద్
 3) దీనబంధు మిత్ర
 4) రవీంద్రనాథ్ ఠాగూర్
49. ఇంగ్లండ్‌లో ఉన్న ఇండియన్ హౌస్ ఎవరి కార్యాలయం పేరు?
 1) ఎస్ఏ డాంగే 2) వి.డి.సావర్కర్
 3) దాదాబాయ్ నౌరోజీ
 4) శ్యాంజీ కృష్ణవర్మ
50. 1930లో ముస్లింలీగ్ వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?
 1) పాట్నా 2) అలహాబాద్
 3) లాహోర్ 4) ఢాకా
51. కలకత్తా చీకటి గది ఉదంతం నాటి (1756 జూన్ 20) బెంగాల్ గవర్నర్ ఎవరు?
 1) వర్సిట్టార్ 2) రాబర్ట్ క్లైవ్
 3) వాట్సన్ 4) డ్రేక్
52. కిందివాటిలో సరైన జత ఏది?
 1) రామ్‌గడ్ ఐఎన్‌సీ - 1940
 2) సేనాపతి బాపట్ - అభినవ భారతి
 3) ఓరుగంటి వెంకటసుబ్బయ్య - పల్లిపాడు ఆశ్రమం
 4) పైవన్నీ సరైనవే
53. బక్సార్ యుద్ధం ఏ తేదీన జరిగింది?
 1) 1764 అక్టోబర్ 22
 2) 1791 నవంబర్ 16
 3) 1757 ఆగస్టు 12
 4) 1765 జూన్ 20
54. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో ఇంగ్లండ్ ప్రధానమంత్రి ఎవరు?
 1) రామ్సే మెక్‌డోనాల్డ్
 2) లాయిడ్ జార్జి
 3) గ్లాడ్‌స్టోన్ 4) స్టాన్లీ బాల్డ్విన్
55. శ్రీపాద అమృతడాంగే ప్రచురించిన పత్రిక ఏది?
 1) లాంగల్ 2) ది సోషలిస్ట్
 3) ధూమకేతు 4) ఆత్మశక్తి

సమాధానాలు

1) 4; 2) 3; 3) 1; 4) 1;
5) 4; 6) 2; 7) 1; 8) 2;
9) 1; 10) 2; 11) 3; 12) 3;
14) 4; 15) 4; 16) 2; 17) 4;
18) 4; 19) 4; 20) 3; 21) 2;
22) 3; 23)4; 24) 1; 25) 1;
26) 2; 27) 4; 28) 3; 29) 2;
30) 2; 31) 4; 32) 3; 33) 1;
34) 1; 35) 4; 36) 3; 37) 4;
38) 2; 39) 3; 40) 1; 41) 2;
42) 4; 43) 1; 44) 4; 45) 4;
46) 2; 47) 3; 48) 4; 49) 4;
50) 2; 51) 4; 52) 4; 53) 1;
54) 2; 55) 2.

అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?

1. పురుషుల్లో ఊపిరితిత్తుల సంకోచ - సడలికలకు తోడ్పడే అవయం ఏది?
1) గ్రసని 2) వాయునాళం
3) పక్కటెముకలు 4) విభాజక పటలం
2. ప్రయోగశాలల్లో ఉపయోగించే లిట్మస్ పేపర్‌ను దేనితో తయారుచేస్తారు?
1) మష్‌రూమ్స్ 2) డయాటమ్స్
3) లైకెన్లు 4) వృక్ష ప్లవకాలు
3. కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియ ఎక్కడ ప్రారంభమవుతుంది?
1) నోరు 2) ఆహార వాహిక
3) జీర్ణాశయం 4) చిన్న పేగు
4. మైటోకాండ్రియాలను కణశక్తి భాండాగారాలు అని పిలుస్తారు? ఇవి కింద పేర్కొన్న వాటిలో దేనిలో లోపించి ఉంటాయి?
1) కేంద్రక పూర్వజీవులు
2) పక్వ ఆర్‌బీసీలు
3) నిజకేంద్రక జీవులు 4) 1, 2
5. హృదయ స్పందన, వాంతులు, తుమ్ములు, దగ్గు, మింగడం లాంటి చర్యలు మెదడులోని ఏ విభాగం ఆధీనంలో ఉంటాయి?
1) మజ్జాముఖం (మెడుల్లా అబ్లాంగేటా)
2) వెన్నుపాము
3) అనుమస్తిష్కం 4) మస్తిష్కం
6. భూమిని శుభ్రపరిచే జీవులు (స్కావెంజర్స్ ఆఫ్ ఎర్త్) అని వేటిని పిలుస్తారు?
1) శైవలాలు 2) బ్యాక్టీరియా
3) డయాటమ్స్ 4) వృక్ష ప్లవకాలు
7. సుగంధ ద్రవ్యాలుగా ఉపయోగించే లవంగాలు మొక్కలోని ఏ భాగానికి చెందినవి?
1) ఆకులు 2) కాండం 3) మొగ్గలు
4) ఎండిన విప్పారని పూమొగ్గలు
8. ఎరాయిడ్లలో పరాగ సంపర్కానికి సహాయపడేవి ఏవి?
1) నత్తలు 2) తేనెటీగలు
3) పాములు 4) మాత్‌లు
9. పక్షులు, గబ్బిలం రెండూ ఎగిరే జీవులే. కానీ, ఆ రెండింటికి మధ్య భేదం?
1) విభాజక పటలం
2) గుండెలో నాలుగు గదులు
3) రెక్కలు 4) మెదడు
10. లైసోజోమ్‌లు ఎక్కువగా ఉండే కణాలు?
1) ఎర్రరక్త కణాలు 2) విసర్జక కణాలు
3) గ్రంధి కణాలు 4) జీర్ణక్రియ కణాలు
11. వృక్ష కణంలో మాత్రమే ఉండే కణాంగాలు ఏవి?
1) గాల్గీ సంక్లిష్టాలు
2) మైటోకాండ్రియా
3) ప్లాస్టిడ్లు 4) ఫ్లాస్మిడ్లు
12. ఆకర్షణ పత్రాలు, ఫలాలు.. పసుపు, నారింజ రంగులో ఉండటానికి కారణం?
1) ల్యూకోప్లాస్ట్‌లు 2) అమైలోప్లాస్ట్‌లు
3) క్రోమోప్లాస్ట్‌లు 4) క్లోరోప్లాస్ట్‌లు
13. కిందివాటిలో క్రోమోజోమ్‌లకు సంబంధించిన క్రియ ఏది?
1) శరీర పెరుగుదల 2) శ్వాసక్రియ
3) శోషణం 4) అనువంశికం
14. DNAలో ఉండే RNAలో లేనిది ఏది?
1) అడినిన్ 2) గ్వానైన్
3) థైమిన్ 4) సైటోసీన్
15. m-RNA సంశ్లేషణ చెందే విధానాన్ని ఏమంటారు?
1) ప్రతికృతి 2) అనువాదం
3) ట్రాన్స్‌లోకేషన్ 4) అనులేఖనం
16. వేరు కొనలో ఒక కణం నుంచి 128 కణాలు ఏర్పడటానికి ఎన్ని సమ విభజనలు జరగాలి?
1) 128 2) 127
3) 64 4) 32
17. కణ విభజనలోని ఏ దశలో DNA రెట్టింపు అవుతుంది?
1) G-1 దశ 2) S-దశ
3) G-2 దశ 4) మధ్యస్థ దశ
18. క్షయకరణ విభజనలో పారగతి జరిగే దశ?
1) డిప్లోటీన్ 2) జైగోటీన్
3) పాకిటీన్ 4) డయాకైనెసిస్
19. కణజాల వర్ధనం అనే భావన గురించి పేర్కొన్నవారు?
1) హపమిస్టర్ 2) హాబర్‌లాంట్
3) హన్‌స్టయిన్ 4) హన్నిగ్
20. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారుచేయడానికి కావాల్సిన పదార్థం?
1) అగార్-అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం
21. కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వ రేఖ
22. జతపరచండి
కణజాలం
i) స్థూలకోణ కణజాలం
ii) దృఢ కణజాలం
iii) దారువు
iv) పోషక కణజాలం
విధులు
a) నిర్జీవ యాంత్రిక కణజాలం
b) సజీవ యాంత్రిక కణజాలం
c) నీటి రవాణా
d) ఆహార పదార్థాల రవాణా
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-c, iv-d
3) i-d, ii-c, iii-b, iv-a
4) i-c, ii-d, iii-b, iv-a
23. మొక్కల్లో పార్శ్వ వేర్లు దేని నుంచి ఉద్భవిస్తాయి?
1) బాహ్యచర్మం 2) అంతశ్చర్మం
3) పరిచక్రం 4) దవ్వ
24. కాస్పేరియన్ మందాలు ఉండటం దేని ముఖ్య లక్షణం?
1) పరిచక్రం 2) బాహ్యచర్మం
3) అంతశ్చర్మం 4) దవ్వ
25. పారిశ్రామికంగా ఏ మొక్క నుంచి బెండును ఉత్పత్తి చేస్తున్నారు?
1) యూకలిప్టస్ 2) ఓక్ వృక్షం
3) రావి 4) వెదురు
26. బెండు కణాల్లో ఉన్న కణ కవచం దేనితో నిర్మితమవుతుంది?
1) సెల్యులోజ్ 2) కైటిన్
3) సుబరిన్ 4) క్యూటిన్
27. ఆపిల్‌లో తినగలిగే భాగ స్వరూపం?
1) మధ్య ఫలకవచం 2) బీజదళాలు
3) పుష్పాసనం 4) అంత: ఫలకవచం
28. జీడి మామిడి ఫలంలో తినగలిగే భాగం స్వరూపం?
1) బీజ కవచం 2) పుష్పాసనం
3) మధ్య ఫలకవచం 4) పుష్పవృంతం
29. కొన్ని ఫలాలు వాటి తినగలిగే భాగాలకు సంబంధించి సరైన జత?
ఎ) మృదుఫలం - వంగ - పూర్తి ఫలం
బి) హెస్పరీడియం - నిమ్మ - అంతరఫల కవచంపైన ఉండే రసయుత కేశాలు
సి) టెంక ఉన్న ఫలం - కొబ్బరి - కణ ద్రవయుత అంకురచ్ఛదం
డి) లోమేంటం - చింత - పూర్తి పటం
1) ఎ, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి
30. అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?
1) స్ట్రైగా 2) రఫ్లీషియా
3) ఒరబాంకి 4) సాంటలమ్
31. సాంటలమ్ ఆల్బ్.. చిన్న మొక్క దశలో ఏ విధంగా ఉంటుంది?
1) సంపూర్ణ కాండ పరాన్న జీవి
2) సంపూర్ణ వేరు పరాన్నజీవి
3) పాక్షిక వేరు పరాన్న జీవి
4) పాక్షిక కాండ పరాన్న జీవి



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

బయాలజీ

32. హ్యూగోడీవ్రీస్.. మొదటిసారిగా ఉత్పరివర్తనాలను దేనిలో గమనించారు?
1) మొక్కజొన్న 2) ఈనోథీరా
3) డ్రాసోఫిలా 4) బార్లీ
33. జతపరచండి
ఫైటో హార్మోన్లు
i) జిబ్బరెల్లిన్లు ii) ఆక్సీన్లు
iii) ఇథిలీన్ iv) సైటోకైనిన్లు
ప్రభావం
a) రిచ్‌మాండ్ లాంగ్ ప్రభావం
b) ట్రిపుల్ అనుక్రియ పెరుగుదల
c) బార్లీ విత్తనాలు మొలకెత్తడం
d) అగ్రాధిక్యత
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-b, ii-d, iii-c, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-c, ii-d, iii-b, iv-a
34. బ్యాక్టీరియాలో జన్యు పున:సంయోజనం (ప్రత్యుత్పత్తి) ఎన్ని విధాలుగా జరుగుతుంది?
ఎ) సంయుగ్మం బి) జన్యు పరివర్తనం
సి) జన్యు వాహనం
1) ఎ, బి, సి 2) ఎ
3) బి, సి 4) ఎ, సి
35. నిశ్చితం (A): పూతికాహార బ్యాక్టీరియాలను ప్రకృతిలోని పారిశుద్ధ్య పనివారు అని పిలుస్తారు.
కారణం(R): ఇవి పరిసరాలను పరిశుభ్రం చేస్తాయి.
1) (A), (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A), (R)లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.
36. జతపరచండి.
వైరస్ రకం
i) బ్యాక్టీరియోఫాజ్ ii) మైకోఫాజ్
iii) జైమోఫాజ్ iv) సయనోఫాజ్
దాడి చేసే అతిథేయి
a) శిలీంధ్రాలు
b) సయనో బ్యాక్టీరియాలు
c) బ్యాక్టీరియాలు d) జంతువులు
e) ఈస్ట్
1) i-b, ii-e, iii-a, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-c, ii-a, iii-c, iv-b
37. నిశ్చితం (A): వైరస్‌లను న్యూక్లియో ప్రొటీన్ రేణువులు అంటారు.
కారణం (R): ఇవి ప్రొటీన్లు, కేంద్రకామ్లాలతో తయారవుతాయి.
1) (A) , (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A) , (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.
38. జతపరచండి.
జాబితా-1
i) హైడ్రోపోనిక్స్
ii) బాష్పోత్సేక నిరోధం
iii) స్టోటో ఎక్టివ్
iv) గర్డలింగ్ ప్రయోగం
జాబితా-2
a) ద్రవోద్గమంలో దారువు పాల్గొంటుందని నిరూపించడం
b) పత్ర రంధ్రాలు మూసుకోవడాన్ని ప్రేరేపించడం
c) మృత్తికా రహిత మొక్కల వర్ధనం
d) పత్ర రంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
e) పత్రరంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-c, ii-d, iii-b, iv-a
4) i-c, ii-a, iii-b, iv-d
39. ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ యాంటీ బయోటిక్స్ ఔషధాలను (వినియోగ అవసరాలను బట్టి) ఎన్ని రకాలుగా వర్గీకరించింది?
1) యాక్సెస్ గ్రూప్ (అమాక్సి సిలిన్)
2) వాచ్ గ్రూప్ (సిప్రోఫ్లోక్సాసిన్)
3) రిజర్వ్ గ్రూప్ (కొలిస్టిన్, సెఫలోస్పోరిన్)
4) పైవన్నీ
40. జతపర్చండి
పరాన్న జీవులు
i) ఎంటమీబా హిస్టోలెటికా
ii) ట్రిపనోమా గాంచియన్సీ
iii) ప్లాస్మోడియం వైవాక్స్
iv) వుచరేరియా బ్రాన్‌కాఫ్టి
వ్యాధులు
a) అతి నిద్ర
b) అమీబిక్ డిసెంట్రీ
c) మలేరియా
d) ఆంత్రాక్స్
e) బోదకాలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-d, iv-e
3) i-b, ii-a, iii-c, iv-e
4) i-c, ii-b, iii-d, iv-e
41. జతపరచండి
జాబితా-1
i) హెర్పటాలజీ ii) ఇక్తియాలజీ
iii) ఫినాలజీ iv) ఇథాలజీ
జాబితా-2
a) మెదడు అధ్యయనం
b) చేపల అధ్యయనం
c) సరీసృపాల అధ్యయనం
d) ఆవరణ శాస్త్రం
e) జంతువుల ప్రవర్తన అధ్యయనం
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-c, ii-b, iii-a, iv-e
3) i-c, ii-b, iii-a, iv-d
4) i-c, ii-a, iii-b, iv-e
42. కిందివాటిలో ముఖ బాహ్య జీర్ణక్రియ ఉన్న జీవి ఏది?
1) బొద్దింక 2) సముద్ర నక్షత్రం
3) జలగ 4) హైలా
43. కిందివాటిలో సరికాని జత ఏది?
ఎ) ఎడ్రినలిన్ - బీపీకి కారణమైన హార్మోన్
బి) ఆక్సిటోసిన్ - పాల ఉత్పత్తికి తోడ్పడే హార్మోన్
సి) థైరాక్సిన్ - చిరుకప్ప రూప విక్రియకు తోడ్పడుతుంది
1) ఎ, బి, సి 2) బి
3) ఎ, సి 4) ఎ, బి
44. ప్రాణాంతకమైన (మాలిగ్నెంట్) మలేరియాకు కారణం?
1) ప్లాస్మోడియా మలేరియే
2) ప్లా-ఫాల్సీపెరం
3) ప్లా-ఓవేలి 4) ప్లా-వైవాక్స్
45. కిందివాటిలో టైఫాయిడ్ లక్షణం కానిది ఏది?
1) లో పల్స్‌రేట్, హై ఫీవర్
2) పొత్తి కడుపులో నొప్పి, హైపల్స్‌రేట్
3) లో పల్స్‌రేట్‌తోపాటు తరచుగా మల విసర్జన
4) 1, 2
46. బోదకాలు వ్యాధి దేనివల్ల వస్తుంది?
1) ప్రోటోజువా పరాన్నజీవి
2) బ్యాక్టీరియా 3) వైరస్
4) హెల్మింథిస్ పరాన్నజీవి
47. కిందివాటిలో బ్యాక్టీరియా వల్ల కలిగే వ్యాధి ఏది?
ఎ) హన్‌సన్స్ డిసీజ్
బి) మీజిల్స్ సి) ఎల్లో ఫీవర్
డి) లాక్‌జా ఇ) ఊపింగ్‌కాఫ్
ఎఫ్) ఫ్లూ
1) ఎ, డి, ఇ 2) ఎ, బి, సి
3) ఎ, డి, ఎఫ్
4) ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్
48. జతపరచండి.
ఆల్కలాయిడ్స్ మొక్కలు
i) ఎల్ఎస్‌డి a) ఎరిత్రోక్సైలాన్
ii) కెఫిన్ b) కాఫియా అరాబికా
iii) కొకైన్ c) కెన్నాబిస్
iv) హసిస్ d) ఎర్గాట్
e) కమెల్లియా సయనెన్సిస్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-d, ii-a, iii-b, iv-c
4) i-b, ii-c, iii-d, iv-c
49. పొగాకు నుంచి లభించే నికోటిన్ దేన్ని విడుదల చేయడం ద్వారా కేంద్ర నాడీ వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది?
1) డోపమైన్ 2) అడ్రినలిన్
3) హిస్టమిన్ 4) సెరటోనిన్

సమాధానాలు

1) 4; 2) 3; 3) 1; 4) 4; 5) 1; 6) 2; 7) 4; 8) 1; 9) 1; 10) 4; 11) 3; 12) 3; 13) 4; 14) 3; 15) 4; 16) 2; 17) 2; 18) 3; 19) 2; 20) 1; 21) 2; 22) 2; 23) 3; 24) 3; 25) 2; 26) 3; 27) 3; 28) 4; 29) 3; 30) 2; 31) 3; 32) 2; 33) 4; 34) 1; 35) 1; 36) 4; 37) 1; 38) 3; 39) 4; 40) 3; 41) 2; 42) 2; 43) 2; 44) 2; 45) 2; 46) 4; 47) 1; 48) 2; 49) 2.

ఎస్ఆర్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ ఫలితాలు విడుదల

ఖమ్మం అర్బన్, జనవరి 03, మనం న్యూస్ : ఖమ్మంలోని ఎస్ఆర్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో నవంబర్, డిసెంబర్ నెలలో జరిగిన డిగ్రీ మొదటి, మూడవ , ఐదవ సెమిస్టర్ ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ డా ॥ యు. వీరభద్రయ్య బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా ॥ వీరభద్రయ్య మాట్లాడుతూ ఈ పరీ క్షలలో విద్యార్థులు అత్యద్భుతమైన ప్రతిభను కనబరచారని, కళాశాలలో 60 శాతం ఫలితాలు వచ్చాయని ఆయన అన్నారు. మొదటి మరియు మూడవ సెమిస్టర్ ఫలితాలు సిబిసిఎస్ ప్రకారం జిపిఏ రూపంలోనూ, ఐదవ సెమిస్టర్ ఫలితాలను పాత పద్ధతిలో మార్కుల రూపంలోనూ విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు ఫలితాలను నోటీస్‌బోర్డులో చూసుకోవచ్చని, పాసైన విద్యార్థులు రెండు రోజులలో వారి ఉత్తీర్ణత మెమోలను తీసుకోవచ్చని ఆయన తెలిపారు. రీవాల్యుయేషన్ పొందగోరు విద్యార్థులు మరియు పరీక్షలకు సంబంధించిన ఏ సమాచారం కొరకైనా కంట్రోలర్, అడిషినల్ కంట్రోలర్ డా ॥ జరుపుల రమేష్‌లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలియచేశారు. రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్‌కి తరగతులు ప్రారంభమైనవని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎ.ఎల్.ఎన్ శాస్త్రి, కంట్రోలర్ ప్రభాకరరావు, అడిషనల్ కంట్రోలర్ డా ॥ జరుపుల రమేష్, ఐ.క్యూ.ఏ.సి కో ఆర్డినేటర్ డా ॥ టి.సుజాత, భౌతిక శాస్త్ర అధ్యాపకులు కే. సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.


1.వి.ముత్యాలు


2. ఎన్.శిరీష


3.బి.ఆషా,

ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థుల వివరాలు :

బి.ఏ. మొదటి సెమిస్టర్ : వార్సా ముత్యాలు (8.89 ఎస్‌జిపిఏ) బి.ఏ. మూడవ సెమిస్టర్ : ఎన్. శిరీష (8.52 ఎస్‌జిపిఏ) బి.ఏ. ఐదవ సెమిస్టర్ : వంగూరి చంద్రకాంత్ (260/300) 87శాతం బి.కామ్ : మొదటి సెమిస్టర్ : బి.ఆషా (8.41 ఎస్‌జిపిఏ) మూడవ సెమిస్టర్ : ఎం.నవీన్ (9.20 ఎస్‌జిపిఏ) ఐదవ సెమిస్టర్ : జె. అనిల్ కుమార్ (291/350) 83 శాతం బి.ఎస్.సి. (మ్యాథ్స్) : మొదటి సెమిస్టర్ : ఎం. దేవదూత (8.89 ఎస్‌జిపిఏ) సెమిస్టర్ : వి.నవీన్ (8.75 ఎస్‌జిపిఏ) ఐదవ సెమిస్టర్ : జి.విజయ్‌కుమార్ (283/300) 95 శాతం బి.ఎస్.సి (బోటనీ) : మొదటి సెమిస్టర్ : ఎస్. మానస (9.42 ఎస్‌జిపిఏ) మూడవ సెమిస్టర్ : పి.దీప్తి (8.58 ఎస్‌జిపిఏ) ఐదవ సెమిస్టర్ : కె.భవిత (249/300) 83 శాతం

దిరిశాల కనకమ్మ మృతికి నామ సంతాపం

ఖమ్మం జనవరి 3, మనం న్యూస్ : తల్లాడ మండలం, కొత్త వెంకటగిరికి చెందిన తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి దిరిశాల వెంకట్రామయ్య మాతృమూర్తి దిరిశాల కనకమ్మ మృతికి టిడిపి జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న నామ నాగేశ్వరరావు బుధవారం తెల్లవారుజామున దిరిశాల కనకమ్మ మృతి చెందారన్న విషయాన్ని తెలుసుకున్న తర్వాత తన చరవాణి ద్వారా మృతురాలి కుమారుడు దిరిశాల వెంకట్రామయ్యను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు.

పలువురి టిడిపి నేతల సంతాపం

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి దిరిశాల వెంకట్రామయ్య మాతృమూర్తి దిరిశాల కనకమ్మ మృతి పట్ల తెలుగుదేశం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య, టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు కనకమేడల సత్యనారాయణ, టిడిపి జిల్లా సమన్వయ కమిటి కార్యదర్శి తోటకూరి శివయ్య, జిల్లా కార్యదర్శి మందపాటి వెంకటేశ్వరరావు, యాదవ సంఘం యువజన నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్, తెలుగుయువత నాయకులు చీకటి రాంబాబు తదితరులు దిరిశాల కనకమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

వామపక్ష లౌకిక, ప్రజాతంత్ర శక్తుల ఐక్యతే లక్ష్యం

● జిల్లా కార్యవర్గ సమావేశంలో పువ్వాడ నాగేశ్వరరావు ఉద్ఘాటన

ఖమ్మం అర్బన్ జనవరి 3, మనం న్యూస్ : వామపక్ష లౌకిక ప్రజాతంత్ర శక్తుల ఐక్యతే లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని, కేంద్రంలో మతోన్మాద ఎన్డీఏకి, రాష్ట్రంలో కేసిఆర్ ఫ్యూడల్ పాలనకు అదే ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇందుకోసం గ్రామగ్రామాన సిపిఐని బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని గిరిప్రసాద్ భవన్‌లో దండు ఆదినారాయణ అధ్యక్షతన సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. దీనికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా అధ్యక్షులు ట్రంప్ విధానాల వలన అమెరికాలో ఉంటున్న మనదేశానికి చెందిన ఉద్యోగులు, విద్యార్థులు ఇబ్బందుల్లో పడే ప్రమాదముందన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం అమెరికాకు దాసోహం చేస్తోందన్నారు. మతోన్మాద బిజెపి క్రమంగా ప్రజాదరణ కోల్పోతుందని దానికి ఉదాహరణ గుజరాత్ ఎన్నికలలో ఆ పార్టీకి చావుతప్పి కన్ను లొట్టబోయినట్లుగా గెలిచిందన్నారు. మోడీ ప్రభుత్వం ధరలు అదుపుచేయలేకపోవడంతో పాటు ప్రజలపై భారాలు మోపుతున్నదని ఆయన విమర్శించారు. నోట్ల రద్దు, జిఎస్‌టిలు ప్రజా వ్యతిరేక చర్యలుగా ఆయన అభివర్ణించారు. అదేవిధంగా దేశంలో ప్రజాతంత్ర లౌకిక శక్తులపై దాడులు పెరిగాయని, గౌరిలంకేష్ హత్య ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో కేసిఆర్ ప్రజాకర్ష నినాదాలతో అధికారంలోకి వచ్చి వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. రాష్ట్రంలో కులాల మధ్య, గిరిజన తెగల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆయన విమర్శించారు. ప్రజలు నిరసన తెలిపే హక్కును కూడ హరించివేస్తున్నాడన్నారు. ఇటువంటి పరిస్థితులలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవలసిన అవసరం ఉందన్నారు. వామపక్ష ఐక్యత కోసం త్యాగాలు చేసిన చరిత్ర సిపిఐకి ఉందని గుర్తు చేశారు. గ్రామ శాఖలు, మండల మహా సభలను జయప్రదం చేయాలని, ప్రజా సంఘాలను బలోపేతం చేయా లని ఆయన పార్టీ శ్రేణులకు పి లుపునిచ్చారు. అనంతరం సిపిఐ రాష్ట్ర నాయకులు టి.వి. చౌదరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పాలకులు ప్రజల సమ స్యలను ఏ మాత్రం పరిష్కరించడంలో విఫలమ య్యారని ఆయన విమర్శి ంచారు. ప్రజల సమస్యల పరి ష్కారంకోసం పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచి ంచారు. చివరిగా జిల్లా సిపిఐ కార్యదర్శి భాగం హేమంతరావు కార్యకలాపాల నివేదిక ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 17,18,19 తేదీ లలో ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురంలో జరిగే సిపిఐ ఖమ్మం జిల్లా 21వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమా వేశంలో మహ్మద్ మౌలానా, పోటు ప్రసాద్, జమ్ముల జితేందర్‌రెడ్డి, శింగు నర్సింహారావు, దండి సురేష్, యర్రా బాబు, ఎస్.కె. జాని మియా, సి.హెచ్. సీతామాలక్ష్మి, ఏపూరి లతా దేవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పువ్వాడ నాగేశ్వరరావు

బయోమెట్రిక్ పేరుతో కార్మికుల వేతనాల్లో శ్రమదోపిడీని అరికట్టాలి

● ఏఐటీయుసీ జిల్లా సహాయకార్యదర్శి మందా వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న మందా వెంకటేశ్వర్లు

ఖమ్మం అర్బన్ జనవరి 3, మనం న్యూస్ : బయోమెట్రిక్ పేరుతో కార్మికులను శ్రమదోపిడీకి గురి చేస్తున్నారని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఆరోపించారు. నగరంలోని గిరిప్రసాద్ భవన్‌లో కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాల సమస్యలపై నకరి కంటి కృష్ణ అధ్య క్షతన కార్మికుల ము ఖ్య సమావేశం జరిగింది. ఈ సమా వేశానికి మందా వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నగర పాలక సంస్థనందు అనేక సంవత్స రాలుగా చెత్తను శుభ్రం చేసే పనులు నిర్వహిస్తున్న దళిత పేద కార్మికుల వేతనాలలో కోత పెట్టే విధంగా కేసిఆర్ ప్రభుత్వం బయోమె ట్రిక్ విధానం ప్రవేశపెట్టడం వారి పొట్టలు కొట్టడమేనని ఆయన విమర్శించారు. లక్షల రూపా యల వేతనాలు తీసుకునేవారికి లేని విధానాన్ని కేవలం కార్మికులకు ప్రవేశపెట్టి వారి వేతనాలలో కోత పెడుతున్నారని ఆయన అన్నారు. బయోమెట్రిక్ విధానానికి స్వస్తి పలికి కార్మికులకు రిజిష్టర్ ద్వారా హాజరు పద్ధతి పాటిస్తూ కోతలు లేని వేతనాలు వచ్చే విధంగా కార్మికులంతా ఆందోళనకు సిద్ధం కావాలని ఆయన కార్మికులను పిలుపునిచ్చారు. నగరంలోని 50 డివిజన్లలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల వేతనాలలో కొన్ని నెలలుగా అక్రమాలు జరిగాయని, కార్పొరేషన్ అధికారులకు , పాలకవర్గానికి మొరపెట్టుకున్నా పట్టించుకునేవారు లేరన్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు, పాలకవర్గం బయోమెట్రిక్ విధానంపై జరుగుతున్న శ్రమదోపిడిపై దృష్టి సారించి వేతనాలు నష్టపోయిన కార్మికులకు వెంటే వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్‌చేశారు. ఆ దిశగా చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళనకు కార్మికులు సిద్ధమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొడ్డు పాపారావు, కుక్కల హనుమంతు, ఎస్‌కె హుస్సేన్, కందుల మహేష్, బి.శ్రీను, సిహెచ్. తిరుపయ్య, కాంపాటి తిరుపయ్య తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి బాయిపూలే ఆశయాలను ముందుకు తీసుకుపోదాం

ఖమ్మం అర్బన్ జనవరి 3, మనం న్యూస్ : మహాత్మా సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోతామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ అన్నారు. బుధవారం నగరంలోని టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం టూ టౌన్ కార్యదర్శి గంటా భీమయ్య అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నందిపాటి మనోహర్ మాట్లాడుతూ భారత దేశంలో నిమ్న కులాల , అట్టడుగు వర్గాలకు అనగా ఎస్‌సి, ఎస్‌టి, బీసీ మరియు మైనారిటీలకు విద్య నేర్పిన మహనీయురాలు సావిత్రిబాయి అని ఆయన కొనియాడారు. ఎన్నో పాఠశాలలు స్థాపించి పేదవారికి విద్యను అందించిన గొప్ప ఆదర్శమూర్తి సావిత్రిబాయి అని అంతేగాకుండా తన భర్త యొక్క అడుగు జాడలలో నడుస్తూ సంఘ సేవలు చేస్తూ ఈ దేశంలోనే ఉత్తమ ఉపాధ్యాయురాలిగా పేరు తెచ్చుకున్న గొప్ప సంఘ సేవకురాలు సావిత్రి బాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ బుర్రి ఇందిర, బుర్రి వెంకటకుమార్, లక్ష్మి, రేడపంగి శ్రీనివాస్, చిరంజీవి, సుజాత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరా వు తదితరులు పాల్గొన్నారు.


కెవిపిఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు

గౌడ్ కులాలను ఎస్టీలుగా గుర్తించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

టేకులపల్లి, జనవరి03, మనంన్యూస్; గౌడు కులాలను ఎస్‌టిలుగా గుర్తించాలని బుధవారం స్థానిక తహసిల్దార్ అంజం రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గాడిపల్లి రాములు మాట్లాడుతూ గౌడు కులాలను షెడ్యూల్డ్ తెగలుగా గుర్తించాలని కాని గైడులను బిసిలు గానే కోనసాగుతున్నారని అన్నారు. అందువల్ల ట్రైబ్సు అందాల్సిన సంక్షేమ పథకాలు పోందలేక పోతున్నారని అన్నారు. గౌడులను ఎస్‌టిలుగా గుర్తించి కుల దృవికరణ సర్టిఫికేట్ ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అంబాల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు, చిర్ర సర్వేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులు కక్కర్ల రమేష్ గౌడ్, అంబాల మోహన్ గౌడ్, చిర్ర వెంకటయ్య, గాడిపల్లి శ్రీకాంత్ గౌడ్, సీలివేరు రాము గౌడ్, సందిప్ గౌడ్, సతిష్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

ప్రమాదవశాత్తూ అగ్ని ప్రమాదం

- వరిగడ్డి వాము దగ్ధం



దగ్ధంమైన వరిగడ్డివాము

టేకులపల్లి, జనవరి03, మనంన్యూస్; ప్రమాదవశాతూ అగ్ని ప్రమాదం సంభవించి వరిగడ్డి వాము దగ్ధం అయున సంఘటన మండలంలోని మూడ్‌తండాలో బుధవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. ముడ్‌తండాకు చెందిన రైతు మాడ్ వస్రాం, పశువుల మేత కోసం సుమారు 400 గడ్డివాము కట్టలను కోనుగోలు చేశాడు. గడ్డివాము ప్రమాదవశాత్తూ నిప్పు అంటుకోని దగ్ధం అయుంది. సుమారు 20 వేల నష్టం జరిగినట్లు రైతు వస్రాం విలపిస్తు తెలిపాడు.

ట్రాక్టర్ డ్రైవర్‌కు ఆరునెలల జైలు శిక్ష

ఖమ్మం లీగల్,జనవరి 03, మనం న్యూస్; ఖమ్మం జిల్లా నేల కొండపల్లి మండలం రాజరామ పేటకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కంతు ఉపేందర్‌కు బుధవారం జిల్లా ప్రదాన న్యామూర్తి యం.లక్ష్మన్ ఆరు నెల జైలు శిక్షతో పాటు పదివేల జరిమాన విధించారు. లైసెన్సులేనందున వేయి రూపాయిల ఇన్సురెన్సులేనందున శిక్షణ విదిస్తూ తీర్పు చెప్పారు. కేసు వివారాలు పిర్యాదుని కుమారుడైన పందిటి మోహన్ రావు 2014 సంవత్సరంలో సుమారు 8.30 గంటలకు నేలకొండపల్లిలో ఉన్నత చదువుల కోసం తీసుకొని రావడం జరగింది.

బుద్దారం గ్రామ సమీపంలో కి వచ్చే సరకి రాయిగూడెం దగ్గర ఎదురుగా వస్తున్న నిందితుడు ట్రాక్టరును అతివేగంగా ఆజాగ్రత్తగా నడిపి తన కుమారుడికి డీకొట్టగా తీవ్రగాయాలు ఆయిన తనకుమారుడ్ని హస్పటల్‌కు తరలించుతుండగానే మార్గం మద్యలోనే మృతి చెందాడు. నిందితుడు పై నేలకొండపోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు ఆయన్ని అరెస్టుచేసి కేసు నమోదు చేసిన్నట్లు తెలిపారు. అరెస్టు నిందితునిపై చార్జీషీటు దాఖలు చేశారు. ఖమ్మం మోబైల్‌కోర్టు కేసు విచారించి 1.06.2016 నాడు నిందుతున్ని పై నేరం రుజుకానందున క్రిందకోర్టు నిందుడు విడుదల చేశారు. పైకోర్టుకు అపిల్ చేయగా జిల్లా న్యాయ మూర్తికేసును విచారించి పై విధంగా తీర్పు ఇచ్చారు.

2018 రైతు నామ సంవత్సరంగా పిలుచుకోవచ్చు

- 24 గంటల కరెంటుతో రైతుల జీవితాల్లోకి వెలుగు
- దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవం
- ప్రతి పక్షాలు చేసే విమర్శలకు రైతులే బుద్ధి చెపుతారు
- విలేకర్ల సమావేశంలో రైతు సమన్వయ కమిటీల నాయకులు



ఖమ్మం జనవరి 03, మనం న్యూస్; 2018ని రైతు నామ సంవత్సరంగా పిలుచుకోవాలని జిల్లా రైతు సమన్వయ కమిటీ నాయకులు అన్నారు. రైతులకు సియం కేసిఆర్ 24గంటల కరెంటు అందిచడంలో బాగంగా బుధవారం జిల్లా నూతన టిఆర్‌యస్ పార్టీ కార్యాలయంలో రైతు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సమన్వయ కమిటీ జిల్లా నాయకులు నలమల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులకోసం 24 గంటల నాన్యమైనా కరెంటు అందిచడం లో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ఆయన అన్నారు. దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలువగా ఈ అభివృద్దిని చూసి ఇతర రాష్ట్రాల పత్రికలు కూడా ఎంతగానో అభివర్ణించాయి. మీడియా కేసిఆర్ తీసుకున్న నిర్ణయానికి అకర్షితులై ఎన్నో కవర్ పేజి స్టోరిలు రాశాయన్నారు. పక్కనే ఆంద్ర రాష్ట్రం కలిసి ఉన్నపుడు కృష్ణ,గోదవరి డెల్టా నీరును తరలించుకొని తెలంగాణకు అన్యాయం చేసిందని తెలిపారు. ఇప్పటికి అక్కడ వేలల్లోనే బోరు మోటర్లు నడుస్తున్నాయని తెలంగాణలో మాత్రం కేసిఆర్ ప్రవేశ పెట్టిన 24 గంటల కరెంటు వల్ల సుమారు 25లక్షలకు పైగా మోటర్లు నడవడం జరుగుతుందన్నారు. దీంతో రైతులు వారి సంతోషాన్ని వ్యక్తం చేస్తుంటే ప్రతి పక్ష పార్టీలు కవాలనే దురదతో ప్రభుత్వా న్ని విమర్శిస్తున్నయన్నారు. ప్రదాన ప్రతి పక్షంమైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు 3న్నర యేళ్ళ క్రితం అసెం బ్లీసాక్షిగా సియం కేసిఆర్ తీసుకుంటున్న నిర్ణయా న్ని యద్దేవ చేసి మాట్లాడారు. సీనియర్ నాయకు లు జానా రెడ్డి 24 గంటల విద్యుత్ రైతులకు అం దిస్తే టిఆర్‌యస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేస్తానని సవాల్ విశారని గుర్తు చేశారు. ఇంకో కాంగ్రెస్ పార్టీ నేత రేవంత్ రెడ్డి అప్పుడు కేసిఆర్ కాని 24 గంటలు రైతులకు కరెంటు ఇస్తే తనకు పాలాభిషేకం చేస్తానని ఇవ్వలేకుంటే కేసిఆర్ క్షమపణ చెప్పాలని వీటికి కట్టుబడి ఉంటానని మాట్లాడిని మాటలను వీడియోలో సమావేశంలో చూపించారు. రేవంత్ రెడ్డి అసేంబ్లీకి వచ్చి క్షమపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పది,పదిహేను యేళ్ళ క్రితం రాష్ట్రంలో కరెంటు లేక ఇబ్బందులు పడుతున్న రైతులపై అప్పటి టిడిపి ప్రభుత్వం కాల్పులు జరపిందన్నారు. ఇప్పటికైనా టిఆర్‌యస్ పార్టీపై చేసే అవాకులు చావకులను మానుకొని రైతులకు,సియం కేసిఆర్‌కు క్షమపణ చెప్పాలని ఆయన కోరారు. 24గంటల కరెంటును ఇవ్వడం గొప్ప నిర్ణయమని సినిహిరో పవన్‌కళ్యాణ్ సియం కేసిఆర్ ను కలిసి అభినందనలు తెలియజేస్తే దురదతో రేవంత్ దాన్నికూడా వక్రికరించడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి నిన్నకాక మొన్న చేరి ఆపార్టీ ఏమి చేసిందో చెప్పడానికి అనర్హడని తెల్పిచెప్పారు.

ఇప్పటికైనా కేసిఆర్‌కు క్షమపణ చెప్పాలని లేకుంటే చెప్పులతో రైతులు నీకు బుద్ది చెపుతారని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బీరెడ్డి నాగచంద్ర రెడ్డి మాట్లాడుతూ 2018 రైతు నామ సంవత్సరంగా పిలుచుకోవాలని 24గంటల కరెంటుతో రైతు కళ్ళలో అనందాన్ని నింపిన సియం కేసిఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మరో నాలు నెలల్లో రైతులకు ఏకరాకు రెండు పంటలకు రూ.8వేలు అందజేయడం ఖాయమంన్నారు. తెలంగాణలో ప్రాజె క్టుల నిర్మాణంతో ముందుకు పోతూ లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుందని తెలిపారు. అవాకులు చవాకులు పెలడం వల్ల రైతులకు తమ పార్టీల మీద నమ్మకం ఏర్పడదని మాట నిలబెట్టుకున్నపుడే నాయకుల్ని పార్టీలను నమ్ముతారని గుర్తుంచుకోవాలని హితవుపలికారు. సియం కేసిఆర్ తీసుకున్న నిర్ణయాన్ని యావత్ రైతాంగం అనందం వ్యక్తం చేస్తున్న తరుణంలో ప్రభుత్వం చెపట్టిన అభివృద్దిపథకాలు తమవేనని చెప్పడం సిగ్గుమాలిన చర్యఅన్నారు. తెలంగాణ చిన్న సన్నకారు ప్రాజెక్టుల ద్వార నీటిని తీసుకొని శ్రీరామ్‌సాగర్ రిజర్వాయిర్లను నింపి జిల్లా ఉన్న సుమారు 10 లక్షల ఎకరాలకు నీరు అందిచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు జిల్లా సమన్వయ కమిటీల నాయకులు నూకల నరేష్ రెడ్డి, మందడపు సుధాకర్, మందడపు తిరుమల రావు, మామిళ్ళపల్లి రాంబాబు, గాదె అనిల్ కుమార్ లు పాల్గోన్నారు.

ఏడాదంతా మంచే జరగాలి : గాయత్రిరవి

- అభిమానుల సమక్షంలో కొత్త సంవత్సర వేడుకలు
- పులువురు నిరుద్యోగ అభ్యర్థులకు ఆపన్న హస్తం
- అభిమాన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



ఖమ్మం జనవరి 03, మనం న్యూస్; కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి మంచి జరగాలని,ప్రతి ఒక్కరు సుఖ,సంతోషాలతో జీవించాలని గాయత్రి గ్రానైట్స్ సంస్థల అదినేత వద్దిరాజు రవిచంద్ర ఆక్షాంక్షించారు. ముఖ్యంగా చుదువుకున్న నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు దక్కాలని అభిలాషించారు. గ్రానైట్ రవి యూత్ ఆధ్వర్యంలో బుధవారం ఆయన నివాసంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. గ్రానైట్ యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాయల నాగేశ్వరరావు,అబేంద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లింగాల రవికుమార్‌లతో సంఘాల రూపొందించిన 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ,కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు సిద్దమవుతున్న నిరుపేద అభ్యర్ధులకు ఉపయోగపడే పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఇటీవల ఆర్మీలో ఉద్యోగం సాధించిన గిరిజన యువకులు వడ్త్యా రామ కృష్ణను శాలువతో సత్కరించారు. అనంతరం జరిగిన సభలో గాయత్రి రవి అబిమానలనుద్దేశించి మాట్లాడారు. ఖమ్మం జిల్లా అన్ని రంగాల్లో చైతన్యవంతమైన జిల్లా అని ఇక్కడి ప్రజలు యువకులు అనుకున్నది సాధించేతీరు సామర్ధ్యం కలిగి ఉంటారని అన్నారు. కొత్త ఏడాదిలో అందివచ్చిన అన్ని అవకాశాలు పుచ్చుకొని జిల్లా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ అభివృద్దిలో ఉపాధి కోసం ఎదురు చూస్తున్న చదువుకున్న యువకులకు సైతం ఉద్యోగాలు దక్కాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగాల సాధన కోసం పోటీ పరీక్షలకు సిద్దమయ్యే నిరుద్యోగ యువకులకు తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో గాయత్రిరవి అభిమాన సంఘం నాయకులు వెంపటి ఉపేందర్, సుంకర చిరంజీవి, పాల్వంచ రాజేష్, గౌరిశెట్టి



వినోద్, గోలెపు గణేష్, బాజా నాగేంద్ర,ననబాల హ రీష్, తేట రమేష్,కావేరి సాయి, ఆకుల వినయ్, వరుణ్ తేజ్ తదితరులు పాల్గోన్నారు.

ఘనంగా మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు

సత్తుపల్లి జనవరి 3, మనం న్యూస్ ః దిశ కమిటీ చైర్మన్ డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దయానంద్ మాతృమూర్తి మట్టా ఆరోగ్యం మాట్లాడుతూ కలలు కనండి, ఆ కలలు సాకారి చేసుకోవానికి కష్టపడండి అంటూ పిల్లలకు సూచిస్తూ జీవితంలో పిల్లలు ఉన్నత స్థానాలకు ఎదిగితే తల్లిదండ్రులు సంతోషిస్తారని అన్నారు. దయానంద్ సతీమణి డాక్టర్ రాగమయి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా దయానంద్ అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో దయానంద్ స్నేహితులు ఫయాజ్, మురళీరెడ్డి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాలకు 25 వేల రూపాయలను దయానంద్ అందచేశారు.

ఉత్సాహంగా కొనసాగుతున్న రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు





ఖమ్మం అర్బన్ జనవరి 3, మనం న్యూస్ : నగరంలోని జుజ్జూరు సారయ్య క్రీడాపాంగణంలో (పెవిలియన్ గ్రౌండ్, సర్దార్ పటేల్ స్టేడియం) ఖమ్మం జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నుండి జరుగుతున్న 4వ తెలంగాణ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్‌బాల్ పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఈ క్రీడా పోటీలను చూడడానికి నగరంలోని క్రీడాభిమానులు వేలాదిగా తరలిరావడంతో క్రీడా ప్రాంగణాలు ప్రత్యేక కళను సంతరించుకున్నాయి. రాష్ట్రం నలుమూలలనుండి వచ్చిన 10 ఉమ్మడి జిల్లాలకు చెందిన 300 మంది క్రీడాకారులు అత్యంత ప్రతిభను కనబరుస్తూ గెలుపుకై పోటీపడుతున్నారు. జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఈ పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ ఎక్కడ కూడా ఎటువంటి లోటుపాట్లు రానివ్వకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంది. మంగళవారం సాయంత్రం ప్రారంభమైన బాస్కెట్ బాల్ పోటీలు అత్యంత ఆసక్తికరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే వరంగల్, హైద్రాబాద్ మరియు రంగారెడ్డి జట్లు సెమీస్ దశకు చేరుకున్నాయి. గురువారంతో ఈ పోటీలు ముగియనుండడంతో బాస్కెట్‌బాల్ జట్లు నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నాయి. ఈ పోటీలను రాష్ట్ర బాస్కెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి నరేన్ ఐజక్ మరియు జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి రమణయాదవ్‌లు పర్యవేక్షిస్తున్నారు.

విజేతల వివరాలు : మహిళలు

విన్నర్స్	రన్నర్స్	
1) మహబూబ్‌నగర్	నిజామాబాద్	3306
2) రంగారెడ్డి	నల్గొండ	3816
3) మెదక్	కరీంనగర్	3821
4) కరీంనగర్	వరంగల్	3718
5) రంగారెడ్డి	ఖమ్మం	7342
6) మెదక్	వరంగల్	3319
7) ఖమ్మం	నిజామాబాద్	4513
8) హైదరాబాద్	మహబూబ్‌నగర్	5311

పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి సంబాని

వేంసూరు, జనవరి 03, మనం న్యూస్; మండలంలోని పలువురిని బుధవారం మాజీ మంత్రి వర్యులు సంబాని చంద్రశేఖర్ పరామర్శించారు. ముందుగా రామన్న పాలెంలో గతకొంత కాలంగా ఆనారోగ్యతో భాదపడుతున్న రంగరావును వివరాలు అడిగి తెలుసుకొని,ధైర్యం చెప్పి పరామర్శించారు. అనంతరం కుంబపర్తిలో ఇటివల ఆనారోగ్యంతో భాదపడుతూ మరణించిన మాజీ సర్పంచ్ జమ్ముల రాఘవులు బార్య అనసూరయ్య దశదిన కర్మకు హజరై,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జమ్ముల కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అక్కడనుండి





బయలుదేరి రాయడు పాలెం మద్దిలక్ష్మి దశదిన కర్మకు వెళ్ళి మిద్దె లక్ష్మి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మద్ది కుటుంబాన్ని ఓదార్చిన ఆయన బీమవరంలో గత కొంత కాలంగా షుగర్ వ్యాదితో బాదపడుతున్న బాబురావును పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగుల్ మీరా,కొటపర్తి సురేష్, మాదవ రెడ్డి, బండి రమేష్ ,బాబి రెడ్డి, సత్యానారయణ, రావుల పుల్లరావు, రాంచంద్ర నాయక్, బోళ్ళ నరిసింహరావు, బండారి వెంకన్న, దుర్గా ప్రసాద్, పరిడ్ల సత్యానారయణ రెడ్డి, తదితర కార్యకర్తలు పాల్గోన్నారు.

హక్కుల సాధనకు టీ.మాస్ ఉద్యమాలు

• జిల్లా ఛైర్మన్ డి.జ్వాలిత



మాట్లాడుతున్న జ్వాలిత

సత్తుపల్లి జనవరి 3, మనం న్యూస్ ః తెల్లదొరలు మన దేశంలో ఆచరించిన డివైడ్ అండ్ రూల్ పాలసీని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు పరుస్తున్నారని, సమాజంలో ఉన్న అన్ని సమాజిక వర్గాలు తన్నుకు చచ్చేలా పొరపొచ్చాలు సృష్టిస్తున్నారని టి.మాస్ జిల్లా కన్వీనర్ డి.జ్వాలిత అన్నారు. సత్తుపల్లి మండలం బుగ్గపాడులో జరిగిన టి.మాస్ సదస్సులో ఆమె మాట్లాడుతూ వివిధ కుల సంఘాలను ఆకట్టుకునేందుకు గొర్రెలు, బర్రెలు అంటూ అమాయక ప్రజలను మభ్యపెట్టే దశగాఆచరణకు నోచుకోని అనేక పథకాలను ఇంతకు ఉమందు ప్రకటించారని, వాటికి అతీగతీ లేదని అన్నారు. 30 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో చేసిన అప్పులు మంచి ఈ మూడున్న రేండ్లలో కేసీఆర్ చేశారని విమర్శించారు. మనం రాష్ట్రంలో ఒక్కో తలకాయకు 30 వేల వరకు అప్పు ఉందన్నారు. ప్రజాధనాన్ని ఇష్టం వచ్చినట్లు ఖర్చుపెడుతున్నారని అన్నారు. ఆయన కుటుంబంలోని నలుగురు మాత్రమే లబ్ధిపొందేందుకు ప్రాజెక్టులను రీ డిజైన్ చేసి నిధులను పెంచారని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ బుగ్గపాడులో పోడు భూములను ఒక్క అంగుళం కూడా పోగొట్టనీయమని అన్నారు. ఇక్కడిపోడు రైతులకు టి.మాస్ అండగా ఉంటుందన్నారు. ఎవరికి భయపడేది లేదని అన్నారు. అలాగే పుడ్‌పార్క్ నిర్వాసితులకు న్యాయం జరిగే వరూ పోరాడతామన్నారు. బుగ్గపాడు నిర్వాసితుల సంఘం అధ్యక్షులు మేకపోతుల లాలేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ప్రజాసంఘాలకు చెందిన నాయకులు బత్తుల లెనిన్, భూక్యా వీరభద్రం, బొంతు రామారావు, పాండురంగారావు, జాజిరి శ్రీనివాసరావు, రావుల రాజబాబు, కొలికపోగు సర్వేశ్వరరాఉవ, జనార్దనాఆరి, గిరిజన, ఆదివాసీ సంఘం రాష్ట్ర నాయకులు కీసర రాంబాబు, జగదాంబ, వ్యవసాయ కూలీ సంఘం అధ్యక్షులు యార్లగడ్డ దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదుల దాడికి నిరసనగా దిష్టిబొమ్మ దహనం

ఖమ్మం జనవరి 3, మనం న్యూస్ ః దళితులపై బిజెపి పాలిత రాష్ట్రాల్లో దాడులు జరుగుతున్నాయని నిరసిస్తూ టి.మాస్ త్రీటౌన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మార్కెట్ దగ్గర దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టి.మాస్ జిల్లా కన్వీనర్ ఎర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ఒక వైపు అంబేద్కర్ ఫొటోతో దొంగ జపం చేస్తూ మరో వైపు ఆయన జాతిని అణచివేసే వ్యూహాన్ని ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి ఆచరిస్తున్నాయని అన్నారు. ఇలాంటి మతోన్మాద దాడులను నిరసించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, మద్ది సత్యం, ఎస్‌కె బాబు, బండారు వీరబాబు, పత్తిపాక నాగసులోచన, భూక్యా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





బిజెపి దిష్టిబొమ్మ దహనం

బిజెపి పాలిస్తున్న రాష్ట్రాల్లో దళితులపై దాడులను నిరసిస్తూ ఈ రోజు టి.మాస్ రెండో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మతోన్మాద బిజపి దిష్టిబొమ్మను తగులబెట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో టి.మాస్ నాయకులు సరళ, వినయక్‌కుమార్, భారతి మాట్లాడుతూ పూణెలో జరిగిన దళితులపై బిజెపి దాడులను తీవ్రంగా ఖండించారు. కులాలు, మతాలు మధ్య బిజెపి చిచ్చుపెడుతోందని విమర్శించారు. తక్షణమే దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి.మాస్ నాయకులు వై.విక్రమ్, కత్తి నెహ్రూ, నర్రా రమేష్, బుర్రి శోభ, బి.వెంకట్‌కుమార్, రాము, గురుమూర్తి, బి.ఇందిర, సూర్యం, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో మహిళలకు అవగాహన

ఏన్కూరు జనవరి 3, మనం న్యూస్ : ఏన్కూరు గ్రామీణ వికాస్ బ్యాంకులో ఖాతాదారులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ జి.నమ్రతకుమారి డ్వాక్రా మహిళలకు, ఖాతా దారులకు బ్యాంక్ అందిస్తున్న సేవల గురించి వివరించారు. ఏపిజివిబి మొబైల్ బ్యాంకింగ్, డ్వాక్రా రుణాలు ఎలా వాడుకోవాలని, ఎలా తీసు కోవాలి, ఎలా చెల్లించాలో తదితర అంశాలపై వివరించారు. ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన జీవనజ్యోతి 330 రూపాయల ప్రీమియం సంవత్స రానికి అని, 49 సంవత్సరాలకు లోబడిన వారు, 18 ఏండ్లు పైబడిన వారు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిస్వరూప్, రోహిణి, నరేందర్, బ్యాంక్ మిత్రలు మంకెన మురళీ, హైమావతి, ఉమారాణి, నవీన్, ఏటలు సత్యంబాబు, సులోచన, భారతి, ఉపేందర్, రమ, బజారు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

బోనకల్లు జనవరి 03, మనం న్యూస్; ప్రముఖ సంఘ సంసకర్త మహిళ బాలికల హక్కుల పోరాట యోదురాలు సావిత్రిబాయి పూలే 187వ జన్మదిన వేడుకలు బోనకల్లు సిపియం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభలో సిపియం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆడపిల్లలు విద్యావంతులైతే సమా జగమంత అభివృద్ధివైపు ప్రయణిస్తుందని సమాజ అభివృద్ధిలో వారే క్రి యాశీలక పాత్ర పోషించగలరని పూలే దంపతులు నమ్మారని ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు,బేటి బచావో బేటి పడావో అనే నినాదాలను వారు ముందుకు నడిపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపియం బోనకల్లు మండల సెక్రటరీ దొండపాటి నాగేశ్వరరావు,జిల్లా కమిటీ సభ్యులు చింతల చెరువు కోటేశ్వరరావు, మధిర పట్టణ కార్యదర్శి పాపి నేని రామనర్సయ్య, ఎంపిపి చిట్టిమోలు నాగేశ్వరరావు,జెడ్పీటీసి బానోత్ కొండ, టిమాస్ మండల కన్వీనర్ బొయన పల్లి కొండ, ఐద్వా మండల నాయకురాలు మాదినేని లక్ష్మీ,నాయకులు బందం శ్రీను, కొమ్ము శ్రీను, పంతు బాబు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర

తల్లాడ జనవరి 03 మనం న్యూస్: మండల పరిధిలోని క్రొత్తవెంకటగిరి గ్రామానికి చెందిన దిరిశాల కనకమ్మ(80) బుధవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది.సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య క్రొత్త వెంకటగిరి గ్రామానికి చేరుకోని మరణించిన దిరిశాల కనకమ్మకు పూల మాళలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు దూపాటి భద్రరాజు, వజీర్, తుళ్లూరి అప్పారావు,వేముల గోవిందు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

మనం ఖమ్మం అర్బన్ జనవరి 03 : 4వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు ఈ నెల 8,9 తేదీలలో హైదరాబాద్‌లో జరుగనున్నాయని, అందులో పాల్గొనే ఖమ్మం జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులను జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఎంపిక చేసినట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి యం.డి.షఫిక్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు తహసీల్దార్ ధృవీకరించిన వయసు ధృవీకరణ పత్రములతో సిద్ధంగా ఉండాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

ఎంపికైన క్రీడాకారులు వీరే : అండర్ 10 బాలురు : 1) ఏ.ప్రకాష్, గోవింద్రాల, 2) యం.వర్ధన్ , గోవింద్రాల

అండర్ 12 బాలురు : 1) బి.శ్రీను (పెద్దగోపతి), 2) కే.నీరజరెడ్డి (ఖమ్మం), 3) ఆర్. సాయికిరణ్ (మద్దులగూడెం) 4)యం.డి. ఆదిల్ (తనికెళ్ల)

అండర్ 14 బాలురు : 1) టి.సాయిగణేష్ (కిష్టారం), 2) యస్.కె.కరీం (తనికెళ్ళ), 3) యస్.కె. రహీం (తనికెళ్ళ), 4) ఈ.గణేష్ (కుంచెపర్తి), 5) కె.తిరుపతిరావు (వేపకుంట్ల)

అండర్ 10 బాలికలు : 1) బి.మాధవి (గోవింద్రాల), 2) బి.కళ్యాణి (గోవింద్రాల)

అండర్ 12 బాలికలు : 1) బి.వైశాలి (ఖమ్మం), 2) యస్. ప్రణీత (ఖమ్మం), 3) వి.సంగీత (మద్దులగూడెం), 4) యస్. ప్రతిభ (దానవాయిగూడెం), 5) హెచ్. మహేశ్వరి (గోవింద్రాల)

అండర్ 14 బాలికలు : 1) డి.శివాని (ఖమ్మం), 2) ఏ.మైథిలి (మ్మం), 3) ఏ.పూజిత (ఖమ్మం), 4) ఏ. అక్షిత (ఖమ్మం) 5) సి.హెచ్ రిషిత (ఖమ్మం), 6) ఈ. అంకిత (కుంచవర్తి)

సావిత్రి భాయి పూలే 187వ జయంతి వేడుకలు



కొత్తగూడెం టౌన్, జనవరి 3, మనంన్యూస్: భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం పట్టణ అధ్య క్షులు యెర్రా కామేష్ ఆధ్వర్యంలో ఈ రోజు స్థాని క బూడిదగడ్డ నందు అభ్యుదయరాలు, ఉపాధ్యా యరాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. సావిత్రిభాయి చిత్రపటానికి యెర్రా కామేష్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయిని అని భారతదేశ చరిత్రలోనే ప్రప్రథమంగా పీడిత వర్గాల బాలికల విద్యకోసం 1848లో పూణే నగరంలో మొట్ట మొదటి పాఠశాలను స్థాపించి అజ్ఞానుల అంధకార జీవితాలలో జ్ఞానజ్యోతులు వెలిగించే గొప్ప కార్యానికి పునాది వేసిన మాతృమూర్తి అని భారత స్త్రీ విముక్తి కొరకు తరతరాల బానిస సంకెళ్లను తెంచి అజ్ఞానులను జ్ఞాన వంతులుగా తయారు చేయడమే లక్ష్యం గా సాగిన ఆమహనీ యురాలి ఆశయాలను నేటి యువత నిజజీవి తంలో ఆచరణలో చూప డమే భారతజాతికి వారి చ్చే నిజమైన నివాళి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు వంగా రవిశంకర్, జిల్లా కార్యదర్శి మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఆదిమూల రాములు, పట్టణ కార్యదర్శులు నాగుల రవికుమార్, కందుల విష్ణువర్ధన్, దళిత మోర్చా పట్టణ అధ్యక్షులు రావుల ప్రవీణ్‌కుమార్ యువమోర్చా నాయకులు సాయి, తేజ, హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై బ్రహ్మణపల్లిలో టీ మాస్ సర్వే

వైరారూరల్ జనవరి 03, మనం న్యూస్ : సామాజిక న్యాయం తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం టీ మాస్ పోరం ఆధ్వర్యంలో మంగళవారం బోడేపూడి నగర్‌లో టిమాస్ ఫోరం అధ్యాయన సర్వే నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన సర్వేలో బోడేపూడి కాలనీలో కొంగర సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టిమాస్ జిల్లా నాయకులు బొంతు రాంబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలు డబుల్ బెడ్‌రూం,దళిత,గిరిజనులకు మూడెకరాల సాగుభూమి, కేజిటు పీజీ ఉచిత విద్యా, కోటి ఎకరాల సాగునీరు, ఇంటికో ఉద్యోగం అమలకు నోచుకోక ప్రజలు ప్రశ్నించే పరిస్థితి ఏర్పడిందని , ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీ మాస్ నా యకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, టీ మాస్ మండల కన్వీనర్ బోడపట్ల రవీందర్, బోడేపూడి వీరభద్రం, ఎంపిపి బొంతు సమత, జి రజిత, జి మోహన్‌రావు, మల్లెంపాటి రామా రావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, అమరనేని కృ ష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గండగలపాడులో ....


టీ మాస్ సర్వే బృందానికి గండగలపాడు గ్రామ ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన తరువాత గత ప్రభుత్వంలో నిర్మించుకున్నా ఇందిరమ్మ పెండింగ్‌బిల్లు ఇళ్ళకుబిల్లులు రాక వర్షానికి ఎండకు ఎండుతున్నామని పెండింగ్ బిల్లులు ఇప్పించాలని బృందానికి కోరారు. అం తేకాకుండా గత సంవత్సరాల నుండి చేసిన ఉపా ధీ హామీ బిల్లు రాక ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం సీసీ రోడ్లు వీధి దీపాలు వెలగ టంలేదని, ఎస్‌సి బీసిలకు కొత్తగా పెళ్లైనా జంట లకు ఇండ్ల స్థలాలు ప్రభుత్వం కల్పించామలని ఆ బృందానికితెలియజేశారు. అనంతరం టీ మాస్ జిల్లా నాయకులు బొంతు రాంబాబు, తోట నాగే శ్వరరావు, కన్వీనర్ బోడపట్ల రవీందర్, జిమో హన్‌రావు, మచ్చా మణి జి రజిత ,బోడేపూడి వీర భద్రం, మాట్లాడినారు. గుమ్మా నరసింహరావు, మల్లె ంపాటి రామారావు కిన్నేర మోతి, బోల్లేపోగు శ్రీను, ఇస్పేపల్లి విశ్వనాథం పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

● టీ మాస్ రాష్ట్ర నాయకుడు నున్నా నాగేశ్వరరావు

వైరా జనవరి 03 మనం న్యూస్ : సావిత్రిబాయి పూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించాలి టీ మాస్ రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు అన్నారు. టీమాస్ రెండవ రోజు వైరా ఎస్‌సి కాలనీలో జరిగిన సర్వేలో అయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అమలు చేయటంలో పూర్తిగా విఫలమైయ్యిందని అయన అన్నారు. తోలుత సావిత్రి బాయి చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. కాలనీలో సర్వే బృందం పలు సమస్యలు పరిష్కరించే వరకు టీ మాస్ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీ మాస్ జిల్లా నాయకులు బొంతు రాంబాబు, జిల్లా స్టీరింగ్ కమిటి సభ్యులు భూక్యా వీరభద్రం, బోడపట్ల రవీందర్, ఎంపీపీ బొంతు సమత, తోట నాగేశ్వరరావు, బోడేపూడి వీరభద్రం, మచ్చా మణి, జి రజిత, జి మోహన్‌రావు మల్లెంపాటి ప్రసాద్, మాదినేని రజని, తోట కృష్ణవేణి, కొంగర సుధాకర్, పమ్మి రామకృష్ణ, మోదుగు నాగరాణి, షేక్ అంజమ్మ, దాస్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



వైరా జనవరి 03 మనం న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యా పెడరేషన్ అధ్వ ర్యంలో టిఎస్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను మండల వనరుల కేంద్రంలో విద్యాశా ఖాధికారి కె వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆ సంఘ అధ్యక్షకా ర్యదర్శులు ఎ సుధాకర్, టి హనుమంతరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడేది టిఎస్‌యుటిఎఫ్ దేనని వారు అన్నారు. ఈకార్యక్రమంలో యం నరసింహులు ,సిహెచ్ వీరస్వామి, జి రామకృష్ణ, కె యోహాన్, కె శ్రీనివాసరావు, యం రామ నరసింహారావు, కె శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్యలపై బీజేవైఎం ధర్నా



వైరా జనవరి 03 మనం న్యూస్ : నిరుద్యోగ సమస్యపై వైరా తహశీల్దార్ కార్యాలయలం ఎదుట బిజేవైయం ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజేవైయం జిల్లా అధ్యఅధ్యక్షులు నకిరికంటి వీరభద్రం పాల్గొని మాట్లడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులను నిలువునా మోసం చేశాడని అధికారం రాక ముందు ఇంటికోక ఉద్యోగం ఇస్తానని అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యోగాల ప్రస్తావన తీసుకురావటంలేదని అయన అన్నారు. అనంతరం తహశీల్దార్ కోట రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు శీలం రామకృష్ణారెడ్డి, మట్టా దుర్గ ప్రసాద్, కుక్కల నాగేంద్రర్ నెలవెల్లి రామారావు,నాయకులు కమతం సురేష్ , లగడపాటి మధు బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు తొమ్మిది గంటల విద్యుత్ మాత్రమే ఇవ్వాలి

తల్లాడ జనవరి 03 మనం న్యూస్: మండల పరిధిలోని రేజెర్ల శివారులో తల్లాడ సబ్‌స్టేషన్ పరిధిలోని అంజనాపురం గ్రామంలో రైతులకు వ్యవసాయం కొరకు 9 గంటలు మాత్రమే ఇవ్వాలని అంజనాపురం గ్రామానికి చెందిన రైతులు తహశీల్దార్ జి.శిరీషకు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ సరఫరా ఇవ్వడం వలన బోర్లు బావుల క్రింద నీళ్లు అయిపోయి మోటార్లు కాలిపోతున్నాయని, సన్న చిన్న కారు రైతుల మోటార్లు కాలిపోవడంతో పంటకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.సమస్యలను దృష్టిలో పెట్టుకొని 9 గంటల విద్యుత్‌ను నిరంతరాయంగా ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో అంజాపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.


టీఆర్ఎస్ యూత్ కాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

తుమ్మలచే టీఆర్ఎస్ యూత్ క్యాలెండర్ ఆవిష్కరణ

మధిర, జనవరి 3, మనం న్యూస్ : మధిర నియోజకవర్గ టిఆర్ఎస్ యూత్ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన కాలెండర్‌ను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్‌లోని ఆయన గృహంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో టిఆర్ఎస్ యూత్ విభాగం ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఇంటింటికి టిఆర్ఎస్ పార్టీని తీసుకువెళ్ళాలని యూత్ నాయకులకు సూచించారు. ఈసందర్భంగా మధిర నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తోటపల్లి సుధాకర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ప్రచార రథం ద్వారా టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గ్రామ గ్రామన తిరిగి ప్రచారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి ఛైర్మన్ బేగ్, మధిర నియోజకవర్గంలోని యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

బ్రాడ్‌బ్యాండ్ విస్తరణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఖమ్మం బ్యూరో, మనం న్యూస్ : దేశంలో బ్రాడ్‌బ్యాండ్ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని, తెలంగాణ ప్రభుత్వం ఈ మేరకు ఏమైనా ప్రతిపాదనలు పంపించిందా? అని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్లమెంటులో లిఖితపూర్వక ప్రశ్నను అడిగారు. అందుకు సంబంధిత శాఖ మంత్రి మనోజ్‌సిన్హా సమాధామిస్తూ దేశ ప్రయోజనాల కోసం బ్రాడ్‌బ్యాండ్ విస్తరించాలనే ప్రతిపాదన తమ వద్ద లేదని స్పష్టం చేశారు. భారత్‌టెల్, ఆప్టికల్ ఫైబర్ కనెక్టివిటీతో 1లక్ష గ్రామాల్లో ఇంటర్నెట్ సేవలను విస్తృతపరిచేందుకు పనులు కొనసాగుతున్నాయన్నారు. దాంతోపాటు ప్రయివేటు రంగ సంస్థల ద్వారా ఇంటర్నెట్ సేవలను విస్తృతంగా అమలు చేసేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయన్నారు. ఇక కేంద్రరంగ సంస్థలతో పాటు, భూగర్భ, వైమానికదళ, రేడియోతో పాటు ఉపగ్రహ మీడియా ద్వారా కనెక్టివిటీ అందుబాటులో ఉందన్నారు. టెలికం కమిషన్ ఆధ్వర్యంలో 29 9 2017న జరిగిన సమావేశంలో భారత్‌టెల్ ప్రాజెక్ట్ ఫేజ్ 2ను అమలు చేసేందుకు తెలంగాణ రాష్ట్రంలో పలు మోడళ్లను ఆమోదించినట్లు పేర్కొన్నారు. 6647 గ్రామ పంచాయతీల్లో రూ.1243.23 కోట్ల అంచనా వ్యయంతో డిజిటలైజేషన్ పనులు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు.

సమ్మక్క సారలమ్మ జాతరకు నిధులు కేటాయించండి

సమ్మక్క సారలమ్మ జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి, ఆ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటునందించాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో పాటు ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అజ్మీరా సీతారాం నాయక్‌లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాతర యొక్క ప్రాధాన్యతను కేంద్రానికి వివరించారు. జయశంకర్ జిల్లాలోని తాడ్వాయి మండలంలో గల సమ్మక్క సారలమ్మ జాతర ప్రతి రెండేళ్లకోసారి వస్తుందని, ఆ జాతరకు కోట్లాది మంది భక్తులు తరలివస్తారని తెలిపారు. 1996లోనే అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం సమ్మక్కసారలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని, కానీ నేటికీ ఆ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. 2018లో జరగబోయే జాతరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.80కోట్ల నిధులను విడుదల చేసిందని, ఈసారి జరుగబోయే జాతరకు దేశ నలుమూలల నుండి కోట్ల సంఖ్యలో, విదేశాల నుండి సైతం భక్తులు హాజరయ్యే అవకాశముందన్నారు. ఇంత ప్రాధాన్యత గల ఈ జాతరకు కేంద్రం నుండి మరిన్ని నిధులు కేటాయించి, గిరిజన పండుగ సత్తాను ప్రపంచ నలుమూలలా చాటిచెప్పేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

మందుల దుర్వినియోగంపై డిప్యూటీ డీఎమ్‌హెచ్‌ఓ విచారణ

తల్లాడ జనవరి 03 మనం న్యూస్: మండల పరిధిలోని అన్నారుగూడెం ఉపకేంద్రంలో వైద్య సిబ్బంది మందులను వృధాగా పడవేయడంతోపాటు,బావులలో పడవేయడంతో కల్లూరు డిప్యూటీ డిఎమ్‌హెచ్ఓ భాస్కర్‌నాయక్ బుధవారం విచారణ చేపట్టారు.అన్నారుగూడెం ఉపకేంద్రానికి వెళ్లి రికార్డులను పరిశీలించారు.విలువైన మందులను బావిలో పడేసిన దహనం చేసిన స్థలాలను ఆయన పరిశీలించారు.అనంతరం తల్లాడ ప్రాథమిక వైద్య కేంద్రానికి వచ్చి ఆరోగ్య ఉపకేంద్రానికి ఎన్ని మందులుఇచ్చారు అనే అంశాలను తెలుసుకున్నారు.ఆరోగ్య ఉపకేంద్రంలోని ఆరోగ్య కార్యకర్తలపై నివేదిక పంపించడం జరుగుతుందన్నారు.ఇద్దరు ఆరోగ్య కార్యకర్తలపై శాఖాపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు వైద్యాధికారిణి మాధవి, డ్రగ్స్ సూపర్‌వైజర్ నాగమణి,ఫారసిస్ట్ రామక్రిష్ణ,యుడిసి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



విచారణ జరుపుతున్న డిప్యూటీ డిఎమ్‌హెచ్ఓ

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

కారేపల్లి: అక్రమంగా గుట్కా ప్యాకెట్లు తరలిస్తుండగా పోలీసులు వెంటపడి పట్టుకున్న ఘటన బుధవారం కారేపల్లి మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి సీఐ యు.సాంబరాజు, ఎస్సై ఎ.కిరణ్‌కుమార్‌లు స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లను మీడియా ఎదుట ఉంచారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ గిద్దవారిగూడెం స్టేజీ వద్ద ఎస్సై కిరణ్‌కుమార్ అధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా భాగ్యనగర్‌తండాకు చెందిన గుగులోతు హతీరాం అలియాస్ జిత్తా నాయక్ టీఎస్ 04 ఈఎఫ్ 5597 డిస్కవరీ వాహనంపై సంచులతో ఖమ్మం నుండి భాగ్యనగర్‌కు వెళ్లుతున్నాడు. ఈసమయంలో బండిని ఆపటానికి ప్రయత్నించగా అతను బండి ఆపకుండా వెళ్లతుండటంతో మోటర్‌సైకిల్‌ను వెంటాడి పట్టుకొని తనిఖీ చేయగా మోటర్‌సైకిల్‌కు ఉన్న సంచుల్లో అంబర్, ఖలేజా గుట్కా ప్యాకెట్లు లభించాయని తెలిపారు. వీటి విలువ రూ. 40 వేలు ఉంటుందని, గుట్కా ప్యాకెట్లు, వాహనాన్ని సీజ్ చేసినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ తనిఖీలో పోలీస్‌సిబ్బంది బి.హరి, మంగీలాల్, తేళ్ల వీరనాగేశ్వరరావు, పాపారావు,రాజేష్ ఉన్నట్లు తెలిపారు. సిబ్బందిని సీఐ అభినందించారు.


గుట్కా ప్యాకెట్లతో సీఐ, ఎస్సై

రోడ్లపై పుల్‌వీల్స్‌తో పట్టిస్తే పారితోషికం

కల్లూరు రూరల్ జనవరి 3, మనం న్యూస్ : మండలంలోని 24 గ్రామాల్లో అంతర్గత రోడ్లపై ట్రాక్టర్ యజమానులు యథేచ్ఛగా పుల్‌వీల్స్‌తో తిరిగితే సమాచారం అందించాలని, వారికి తగిన పారితోషికం అందచేస్తామని ఎస్ఐ పవన్ కుమార్ పేర్కొన్నారు. రోడ్లకు తప్పని పుల్‌వీల్స్ పోట్లు అంటూ వచ్చిన కథనం మనం లో ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఎస్ఐ కొద్దిరోజుల క్రితం ప్రతి గ్రామానికి తిరిగి ట్రాక్టర్ యజమానులను, డ్రైవర్లను సమావేశ పరిచి ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా స్నేహపూర్వక భావంతో పుల్‌వీల్స్‌తో రోడ్లపై తిరగడం వల్ల జరిగే నష్టాలను పూర్తి స్థాయిలో వివరించారు. తర్వాత కార్యక్రమంగా ఆటోలో మైక్ ద్వారా ఊరూరా తిప్పి ప్రచార రూపంలో వివరించారు. అయినా కొంతమంది ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు పుల్‌వీల్స్‌తో రోడ్లపై తిరుగుతున్నట్లు సమాచారం తెలిసింది. ఈ క్రమంలో ప్రతి గ్రామంలో ఉన్న ప్రజలు సహకారం అందించాలని ఈ విషయంలో ప్రతి ఒక్కరి బాధ్యత అవసరమని తెలిపారు. ఎవరైతే రోడ్లపై పుల్‌వీల్స్‌తో ట్రాక్టర్లు తిరుగుతున్నాయని సమాచారం ఇస్తారో వారికి తగిన పారితోషికం అందిస్తామని తెలిపారు. వివరాలు తెలిపిన వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని, మీ ప్రాంతంలో ఎవరైనా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇప్పుడు ఎవరైతే పుల్‌వీల్స్‌తో దొరుకుతారో వారి ట్రాక్టర్‌ను సీజ్ చేస్తూ జరిమానా, జైలు తప్పవని హెచ్చరించారు. వివరాలు తెలిపిన వారు ఈ నెంబర్‌కు 9440904264 ఫోన్ ద్వారా గాని లేదా వాట్సప్ ద్వారా గాని సమాచారం చేరవేయగలరని కోరారు.


ఎస్సై పవన్‌కుమార్